WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhinews

# వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:1
సంచిక:19
ఆదివారం,
22.09.2024



## కేటీఆర్‌పై పరువు నష్టం దావా

- దమ్ముంటే రాజీనామాకు సిద్ధమా..?
- అసత్య ఆరోపణలు చేస్తే చర్యలు
- మంత్రి పొంగులేటి వార్నింగ్

**వారధి, స్టేట్ బ్యూరో:**

కేటీఆర్ వ్యాఖ్యలపై పరువునష్టం దావా వేస్తామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అమృత్ పథకంలో రూ.8,888 కోట్లకు టెండర్లు పిలిచినట్లు కేటీఆర్ నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు పొంగులేటి. ఒకవేళ కేటీఆర్ తన ఆరోపణలను నిరూపించకపోతే రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. తన సవాల్‌ను కేటీఆర్ స్వీకరిస్తే సెప్టెంబర్ 22న ఉదయం ఎక్కడికైనా వస్తానన్నారు. స్పీకర్ ఫార్మాట్‌లో ఇద్దరం రాజీనామా చేద్దాం అంటూ కేటీఆర్‌కు సవాల్ విసిరారు పొంగులేటి.టెండర్లను గత సర్కారే 3,616 కోట్ల చొప్పున 3 ప్యాకేజీలు పిలిచిందన్నారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. పోలింగ్ తేదీకి ఒక్కరోజు ముందే టెండర్లను కట్టబెట్టిందన్నారు.

# అమృత్ పథకంలో.. రూ.8888 కోట్ల స్కాం!

- సీఎం రేవంత్ రెడ్డి భారీ కుంభకోణం
- బావ మరిది కంపెనీకి వేల కోట్ల కాంట్రాక్టు
- పక్కా ఆధారాలున్నాయ్
- రేవంత్ పదవి కోల్పోయే అవకాశముంది
- త్వరలో మరిన్ని స్కామ్‌లు బయటపెడతా
- బీఆర్ఎస్ నేత కేటీఆర్ సంచలన ఆరోపణలు



**వారధి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో రేవంత్ రెడ్డి అవినీతి కుటుంబ కథాచిత్రం నడుస్తోందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి భారీ కుంభకోణం చేశారంటూ కేటీఆర్ ఆరోపించారు. 8,888 కోట్ల రూపాయల అమృత్ పథకంలో టెండర్ల పేరుతో భారీ కుంభకోణం చేశారంటూ అందుకు సంబంధించిన వివరాలను.. మీడియాకు వివరించారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే అతిపెద్ద కుంభకోణానికి రేవంత్ రెడ్డి తెర తీశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. తాను బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగానే.. ఫిబ్రవరి మొదటి వారంలో 8,888 కోట్ల రూపాయల భారీ కుంభకోణం చేసినట్టుగా కేటీఆర్ ఆరోపించారు. ఈ భారీ స్కాంతో.. రేవంత్ రెడ్డి పదవి కోల్పోయే అవకాశం కూడా ఉందని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

**బావ మరిది కంపెనీకి వేల కోట్ల పనులు..**

సీఎం రేవంత్ రెడ్డి బావమరిది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హతలు లేకపోయినప్పటికీ.. వేల కోట్ల రూపాయల పనులను కట్టబెట్టినట్టుగా కేటీఆర్ పేర్కొన్నారు. ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీని బెదిరించి.. ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారని ఆరోపించారు. పేరుకే ఇండియన్ హ్యూమ్ పైప్ సంస్థ అయినా.. దాని వెనుక ఉన్నది మాత్రం రేవంత్ రెడ్డి బావమరిదేనని తెలిపారు. టెండర్ దక్కించుకున్న ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీతో రేవంత్ రెడ్డి బావమరిది జాయింట్ వెంచర్ పేరుతో డ్రామాకు తెరలేపారన్నారు. 1137 కోట్లతో కాంట్రాక్టు దక్కించుకున్న అనంతరం.. ఆ కంపెనీ కేవలం 20 శాతం మాత్రం పని చేస్తుందని.. మిగతా 80 శాతం రేవంత్ రెడ్డి బావమరిదే చేపించనున్నట్టు తెలిపారు.

**రేవంత్ విచారణ ఎదుర్కోవాల్సిందే..**

సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా ఈ భారీ కుంభకోణానికి తెరలేపినట్టుగా కేటీఆర్ చెప్పుకొచ్చారు. అయితే.. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ యాక్ట్, అవినీతి నిరోధక చట్టంలోని పలు నిబంధనల మేరకు రేవంత్ రెడ్డి విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు. తన కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూర్చినట్టయింతే.. ఆశ్రితపక్షపాతం

.. 2లో



## హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

- ఖైరతాబాద్‌లో అత్యధిక వర్షపాతం
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు జీహెచ్ఎంసీ సూచన

.. 2లో

## వ్యాపారులదే ఇష్టారాజ్యం

- పాలమూరు వ్యవసాయ మార్కెట్‌లో దళారుల దందా
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- మాయమాటలు చెప్పి రైతుల వద్ద తక్కువ ధరకే కొనుగోళ్లు
- వ్యాపారులకు అండగా అధికారులు
- దళారుల మోసంపై వైస్ చైర్మన్ ఆగ్రహం
- ఎమ్మెల్యేకు నివేదిక సమర్పిస్తానని హెచ్చరిక
- రైతులను అండగా ఉంటామని హామీ

.. 2లో





## మూసీ ప్రక్షాళన రేపటి నుంచే..

- హైడ్రాకు ఆక్రమణల తొలగింపు బాధ్యతలు
- 12వేల ఇళ్ల కూల్చివేతకు సిద్ధం

**వారధి, స్టేట్ బ్యూరో:**

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫ్లాగ్ షిప్ కార్యక్రమాల్లో ఒకటైన మూసీ నది ప్రక్షాళన పనులు రేపటి నుంచే షురూ కానున్నాయి. శనివారం మలక్‌పేట నియోజకవర్గంలోని పిల్లి గుడిసెలలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ మూసీ సుందరీకరణపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని ఆయన తెలిపారు. ఆదివారం నుంచి మూసీ పరివాహక

.. 2లో



## ఇది ప్రజా పాలన కాదు.. పడకేసిన పాలన..

- రుణమాఫీ లేదు.. రైతు భరోసా లేదు
- రూ.2 లక్షలు మాఫీ అయిన రైతును ఒక్కరిని చూపంచండి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరంజన్ రెడ్డి ధ్వజం

**వారధి, స్టేట్ బ్యూరో:**

ఇది ప్రజా పాలన కాదు.. పడకేసిన పాలన అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. రుణానికి మాఫీ లేదు.. రైతుకు భరోసా లేదు అని అన్నారు. రుణమాఫీ ఒక మాయ.. రైతుభరోసా ఒక భ్రమ అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం

.. 2లో

## జమిలి ఎన్నికలు పెద్ద కుట్ర

- దేశాన్ని బీజేపీ కబళించాలని చూస్తుంది
- కాషాయ పార్టీని నిలువరించాలి
- కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పనిచేయాలి
- ఏచూరి సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి



**వారధి, స్టేట్ బ్యూరో:**

ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన సీతారాం ఏచూరి సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన రేవంత్ రెడ్డి, జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని బీజేపీ కబళించాలని చూస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రాల కలయికే భారత్ అన్న ముఖ్యమంత్రి, యూనియన్ ఆఫ్ స్టేట్స్ భావనను దెబ్బతీసేలా బీజేపీ జమిలి ఎన్నికలను తీసుకొస్తుందని ధ్వజమెత్తారు. కాషాయ పార్టీని నిలువరించడానికి కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పనిచేసేలా ఏచూరి కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశ రాజకీయాల్లో ప్రజాస్వామిక స్ఫూర్తిని సీతారాం ఏచూరి నిలిపారని కీర్తించారు.

**నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడ్డ నేత..**

దశాబ్దాలపాటు పేదల సమస్యలపై సీతారాం ఏచూరి కృషి చేశారు. సీతారాం ఏచూరితో మాట్లాడుతుంటే జైపాల్‌రెడ్డితో మాట్లాడుతున్నట్లు అనిపించింది. జీవితకాలం నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడే ఉండి వ్యక్తులు అరుదు. రాహుల్‌గాంధీతో సీతారాం ఏచూరికి చాలా మంచి సంబంధాలు ఉన్నాయి. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు కలిసి యూపీఏ 1, 2 ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. యూపీఏ 1, 2 హయాంలో పేదలకు అనుకూలమైన పథకాలు తెచ్చారు. పేదలకు అనుకూలమైన పథకాలు తీసుకురావడంలో ఏచూరి కృషి చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్‌పై కేంద్రమంత్రి బిట్టూ అసభ్యంగా మాట్లాడారు. కేంద్రమంత్రి బిట్టూ చేసిన వ్యాఖ్యలను ప్రధాని మోదీ ఖండించలేదు. భాష, ప్రాంతం, మతాల మధ్య బీజేపీ చిచ్చుపెట్టి అధికారంలో ఉండాలని చూస్తోందని రేవంత్ అన్నారు.



## బెంగళూరులో దారుణం మహిళ దారుణ హత్య

- మృతదేహాన్ని 30కి పైగా ముక్కలుగా నరికి ఫ్రిడ్జ్‌లో కుక్కిన దుండగులు

**వారధి న్యూస్, బెంగళూరు:**

శ్రద్ధావాకర్ హత్య తరహా మరో దారుణ ఘటన కర్ణాటకలోని బెంగళూరులో జరిగింది. మల్లేశ్వరం ప్రాంతంలో నివాసం ఉంటున్న 29 ఏళ్ల మహిళ హత్యకు గురైంది. 30కిపైగా ముక్కలుగా నరికిన మహిళ మృతదేహాన్ని రిఫ్రిజిరేటర్‌లో కుక్కారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు పోలీసులు. మృతురాలిని మహాలక్ష్మిగా గుర్తించినట్లు, ఆమె ఛిద్రమైన స్థితిలో లభ్యమైనట్లు పోలీసు వర్గాలు శనివారం తెలిపాయి. వయాలికావల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. బాధితురాలు మహాలక్షికి(29) ఇది వరకే పెళ్లైంది. వ్యక్తిగత కారణాలతో తన బిడ్డతో పాటు మునేశ్వరనగర్‌లో ఐదు నెలలుగా ఒంటరిగా నివాసం ఉంటోంది. తన భర్త హుకుమ్ సింగ్ నేలమంగళలో నివసిస్తున్నాడు. ఈ క్రమంలో బాధితురాలికి, ఆమె తల్లి, కుటుంబసభ్యులు ఫోన్ చేశారు. ఫోన్ స్విచ్ఛాఫ్ కావడం వల్ల అనుమానం వచ్చి ఇంటికి వచ్చి చూడగా, ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.



## మోడీ బలహీనపడితే.. దేశం బలహీనపడ్డట్లే

- దేశానికే బీజేపీనే శ్రీరామరక్ష
- సీఎం రేవంత్‌కు పాలనపై అవగాహన లేదు
- హైడ్రాను చూసి ప్రజలు భయపడుతున్నారు
- మల్కాజ్‌గిరి ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటా
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు

.. 2లో


## వారానికి 5 పనిదినాలే

- రోజుకు 8 గంటల చొప్పున 40 గంటలు చాలు
- పార్లమెంట్‌లో కొత్త చట్టం తేవాలి
- కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ డిమాండ్

**వారధి న్యూస్, న్యూఢిల్లీ**

ఉద్యోగులకు రోజుకు 8 గంటలు చొప్పున, వారానికి 5 రోజులు మాత్రమే పని ఉండాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అభిప్రాయపడ్డారు. వారానికి ఎట్టి పరిస్థితుల్లోనూ 40 గంటలకు మించి పని ఉండకూడదని, ఇందుకోసం పార్లమెంట్‌లో చట్టం తెచ్చేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఇటీవల పని ఒత్తిడితో మృతి చెందిన యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియా ఉద్యోగిని అన్నా సెబాస్టియన్ తండ్రిని శశిథరూర్

.. 2లో





## పీఏసీ మొదటి సమావేశంలోనే రగడ

- చైర్మన్ పదవిపై అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం
- ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ సభ్యులు

**వారధి, స్టేట్ బ్యూరో:**

అసెంబ్లీ కమిటీ హాల్‌లో జరిగిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ మొదటి సమావేశం రసాభాసగా మారింది. చైర్మన్ అరికెపూడి గాంధీ ఆధ్యక్షతన జరిగిన సమావేశానికి 13 మంది సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబులు కూడా హాజరయ్యారు. మొదటి సమావేశం కావడంతో పీఏసీ విధివిధానాలపైనే చర్చించారు.

**ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ సభ్యులు**

సమావేశం ప్రారంభంలోనే పీఏసీ చైర్మన్ ఎన్నిక అప్రజాస్వామికమని అది చెల్లదంటూ బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. హరీశ్‌రావు పేరు లేకుండా చేశారని మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. పీఏసీ చైర్మన్‌ను ప్రతిపక్ష నేత సూచించిన వ్యక్తికి ఇవ్వడం సభాసంప్రదాయమని దానికి కాంగ్రెస్ తూట్లు పొడిచిందని మండిపడ్డారు. ఎలక్షన్ కాకుండా సెలక్షన్ చేశారంటూ ప్రశాంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.




## సమాజంలో సమానత్వాన్ని పెంపొందించాల్సిన అవసరం

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వారధి న్యూస్ , వికారాబాద్ :**తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగిన జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల కేసులపై సమీక్ష నిర్వహించారు. సభాపతి మాట్లాడుతూ, సమాజంలో నేర ప్రవృత్తి, వివక్షకు తావులేని పరిస్థితిని ఏర్పరచాలని, అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆకాంక్షించారు.అతను డివిఎంసి సభ్యులకు పోలీసులు సహకరించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. దళితులు వివక్షకు గురికాకుండా, వారి మనస్తత్వాన్ని పెంపొందించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ అత్యాచార చట్టం ప్రాముఖ్యతను అవగాహన కల్పించే కళాబృందాలను వినియోగించాలని ఆయన సూచించారు. బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించడంలో తక్షణ చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లు, డిఏస్సిడిఓ, డిబీసీడిఓ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కుషాయిగూడలో అక్రమ నిర్మాణాలపై చొరవ

**వారధి న్యూస్, కుషాయిగూడ:**కుషాయిగూడలోని ఈసీఐఎల్ కుషాయిగూడ చక్రిపురం ప్రధాన రోడ్డుపై ఉన్న ఆక్రమణలను అధికారులు శనివారం కూల్చివేశారు. కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి గిరిరాజు పర్యవేక్షణలో జిహెచ్ఎంసి సిబ్బంది, పోలీసుల బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను తొలగించారు.జెసిబి సహాయంతో, ఫుట్ పాత్ మరియు ప్రధాన రోడ్డు పై ఏర్పాటు చేసిన షెడ్లను, తాత్కాలిక ఆక్రమణలను కూల్చివేశారు. దీనిపై చిరు వ్యాపారులు తమ సామగ్రి పనికిరాకుండా పోతుందని అధికారులు వినాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అయితే, అధికారులు వినకపోతే కూల్చివేత కొనసాగింది.జిహెచ్ఎంసి అధికారులు పాదబాటలను ఆక్రమించిన నిర్మాణాలను, షెడ్లను తొలగించాలని, ప్రయాణికుల ఇబ్బంది లేకుండా చూడాలని అధికారుల హెచ్చరికలు సాగుతున్నాయి. ఈ కూల్చివేతల్లో ఎస్సై సాయిలు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది మరియు ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.




## దోమకొండ లో ప్రేమ జంట ఆత్మహత్య

**వారధి న్యూస్, కామారెడ్డి:** జిల్లాలోని దోమకొండలో ఓ ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దోమకొండ మండలం అంబర్పేట్ గ్రామానికి చెందిన వీణ(23), కోనాపూర్ గ్రామానికి చెందిన సాయి(24) కొద్ది రోజులుగా ప్రేమించుకుంటున్నారు. శుక్రవారం సాయంత్రం సాయి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలిసిన వీణ కూడా అదేరోజు రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. వారి ప్రేమకు పెద్దలు అంగీకరించరని భావించి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఇరు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. తదుపరి విచారణ జరుపుతున్నామని తెలిపారు.



## ఐటీ హబ్‌కు వేసిన శంకుస్థాపన దిమ్మె నేలమట్టం

**వనపర్తి వారధి న్యూస్,** నాగవరం దగ్గర గత ప్రభుత్వ హయాంలో ఐటీ హబ్ కొరకు వేసిన శంకుస్థాపన దిమ్మెను శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నేలమట్టం చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో వనపర్తి పట్టణానికి మంజూరైన ఐటీ హబ్‌ను అప్పటి మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చే, అప్పటి వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి 22 కోట్ల రూపాయలతో రెండు ఎకరాల స్థలంలో మంజూరు చేసి, శంకుస్థాపన చేశారు.ప్రభుత్వం మారడంతో అక్కడ ఎటువంటి పనులు ప్రారంభం కాలేదు. శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు శంకుస్థాపన దిమ్మెను కూల్చి నేలమట్టం చేశారు. ఈ సంఘటనపై బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. దీనిపై సమాచారం తెలిసిన వెంటనే టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షులు పి. రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.గుర్తుతెలియని వ్యక్తులు శంకుస్థాపన దిమ్మెను కూల్చారని, దుండగులను త్వరగా గుర్తించి అరెస్టు చేయాలని వారు వినతిపత్రంలో కోరారు. మీడియా ప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు మరియు ఇతర ప్రాథమిక నేతలు పాల్గొన్నారు.

## వారానికి 5 పనిదినాలే

మొదటిపేజీ తరువాయి

పరామర్శించారు. రోజుకు 14 గంటల పాటు నాలుగు నెలలు పని చేసి తీవ్ర ఒత్తిడితోనే ఆమె ప్రాణాలు కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తారు ."ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో రోజుకు 8 గంటలు, వారానికి 5 రోజులకు మించి ఉద్యోగులతో పని చేయించకూడదు. అన్ని పని ప్రదేశాల్లో ఫిక్స్‌డ్ క్యాలెండర్ ఉండాలి. పని ప్రదేశాల్లో మానవహక్కులను అడ్డుకోకూడదు. అమానవీయ చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు, జరిమానాలు విధించేలా చట్టం తీసుకురావాలి. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఉద్యోగులు వారానికి 40 గంటలు పని చేసే అంశాన్ని లేవనెత్తుతా" అని శశిథరూర్ ఎక్స్ వేదికగా తెలిపారు.యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియా సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్‌లో ఛార్టర్డ్ అకౌంటెంట్‌గా పనిచేసిన కోచికి చెందిన అన్నా సెబాస్టియన్ ఈ ఏడాది జులై 20న మరణించారు. పుణెలోని సంస్థ కార్యాలయంలో విధుల్లో ఉండగా అస్వస్థతకు గురైన ఆమెను తోటి ఉద్యోగులు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు. పని ఒత్తిడే ఆమె మరణానికి కారణమంటూ కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. అన్నా సెబాస్టియన్ తల్లి అనితా ఇటీవల ఈవై ఇండియా హెడ్‌కు రాసిన లేఖ బయటకు రావడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

# వ్యాపారులదే ఇష్టారాజ్యం

- పాలమూరు వ్యవసాయ మార్కెట్‌లో దళారుల దందా
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- మాయమాటలు చెప్పి రైతుల వద్ద తక్కువ ధరకే కొనుగోళ్లు
- వ్యాపారులకు అండగా అధికారులు
- దళారుల మోసంపై వైస్ చైర్మన్ ఆగ్రహం
- ఎమ్మెల్యేకు నివేదిక సమర్పిస్తానని హెచ్చరిక
- రైతులను అండగా ఉంటామని హామీ



**వారధి న్యూస్, మహబూబ్ నగర్:**

మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌లో దళారుల వ్యవహారం శృతి మించిపోయింది. మార్కెట్లో వ్యాపారులు, మార్కెట్ కమిటీ సిబ్బంది గత పాలకమండలి అందరూ ఏకమై ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. మార్కెట్‌కు తీసుకు వచ్చిన ధాన్యాన్ని అధికారికంగా కాంటా వేయకుండానే వ్యాపారులు రైతులకు మాయమాటలు చెప్పి కొనేస్తున్నారు. దాంతో మార్కెట్‌కు ఓ వైపు ఎలాంటి ఆదాయం లేకుండా పోతుంది.. మరోవైపు రైతులు కూడా సరైన పద్ధతిలో నాణ్యతను, తేమ శాతాన్ని లెక్క కట్టకుండానే వ్యాపారులు చేతిలో పెట్టినంత తీసుకొని వెళ్లిపోవడంతో వారు నష్టపోతున్నారు. వ్యవసాయ మార్కెట్‌లో ఉన్న వ్యాపారులంతా నిర్దిష్టమైన పద్ధతి ప్రకారం కొనుగోలు చేయాల్సి ఉంటుంది. రైతు తీసుకువచ్చిన ధాన్యాన్ని మార్కెట్లో ఆరబెట్టడం అనంతరం వాటి నాణ్యతను పరిశీలించి తేమశాతాన్ని కొలిచి కాంట వేయటం జరుగుతుంది. తదనంతరం కాంటాపై నిర్ణయించబడ్డ ధరను వ్యాపారి చెల్లించి సదరు ధాన్యాన్ని తీసుకువెళ్లాలి. ఇలా వ్యవసాయ మార్కెట్ లో వ్యాపారులు, దడవాయిలు, హమాలీలు సమన్వయంతో మార్కెట్‌ను నిర్వహిస్తూ ఉంటారు. కానీ ఇక్కడ జరుగుతున్నది మాత్రం పూర్తిగా అక్రమార్జనకు తెగబడ్డ వ్యాపారులు ఇక్కడి కొంతమంది అధికారులను లోబరుచుకొని చేస్తున్న దందా. ఈ విషయంపై కొత్తగా నియామకం కాబడ్డ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి ఆగ్రహం వ్యక్తం చేసింది. కొంతమంది అధికారులు గతంలో ఉన్న పాలకమండలి సభ్యులు వ్యాపారులతో కుమ్మక్కై.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్ ఆరోపించారు. దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని.. మార్కెట్లో రైతు శ్రేయస్సు సంపూర్ణంగా ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతానికి ఇక్కడ ఉన్నతాధికారి లేనందున అధికారులు బాధ్యతలు తీసుకున్న వెంబడే ఇలాంటి అక్రమాలను అరికట్టాలని కోరుతామన్నారు. దీనిపై స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి దృష్టికి కూడా నివేదిక సమర్పిస్తామని తద్వారా రైతులకు మార్కెట్‌ను నమ్ముకుని బతికే హమాలీలు దడవాయిలాకు అండగా ఉంటామని ఆయన వెల్లడించారు.

## అమృత్ పథకంలో.. రూ.8888 కోట్ల స్కాం!

మొదటిపేజీ తరువాయి

చూపించినట్టయితే.. ఈ చట్టాల ప్రకారం శిక్షార్హులేనని కేటీఆర్ వివరించారు. అయితే.. ఇవే చట్టాల కింద సోనియా గాంధీ తన పదవిని కోల్పోయినట్టుగా కేటీఆర్ గుర్తుచేశారు.

**ఎంతో మంది పదవులు కోల్పోయారు..**

2006లో సోనియా గాంధీ నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్ ఛైర్‌పర్సన్‌గా పదవిలో ఉన్నందుకు ఈ చట్టం ప్రకారం తన పదవిని కోల్పోయిందని కేటీఆర్ వివరించారు. కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప సైతం.. అక్రమ మైనింగ్ అనుమతులు తన కుటుంబ సభ్యులకు ఇచ్చినందుకు ఆయన తన పదవిని కోల్పోయినట్టుగా కేటీఆర్ గుర్తుచేశారు. మరోవైపు.. 2011లోనూ మహారాష్ట్ర సీఎం అశోక్ చవన్ కూడా ఆదర్శ కుంభకోణంలో తన పదవిని కోల్పోయినట్టుగా గుర్తు చేశారు కేటీఆర్.

## మూసీ ప్రక్షాళన రేపటి నుంచే..

మొదటిపేజీ తరువాయి


ప్రాంతాల్లోని ఆక్రమణలను తొలగించనున్నట్లుగా వెల్లడించారు. మూసీ ప్రాంతాన్ని పర్యాటక , పారిశ్రామిక, ఉపాధి అవకాశాలు పెంచే విధంగా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు. మూసీ పరివాహక ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. మూసీ ప్రక్షాళన, పునః నిర్మాణాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. 55కిలో మీటర్ల మేరకు మూసీ అభివృద్ధి పనులు సాగుతాయన్నారు. కాగా మూసీ నది పరివాహకంలోని ఆక్రమణల తొలగింపు బాధ్యతలను హైడ్రాకు అప్పగించారు. మొదటి విడతగా నది గర్భంలోని ఆక్రమణలను తొలగించనున్నారు.

## హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

**వారధి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ మహానగరంలో ఈ సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం నగర పౌరులను అతలాకుతలం చేసింది. వరద నీటితో ప్రధాన రహదారులు చిన్నపాటి చెరువులు, కాలువలను తలపించాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించిపోయింది. రాత్రి 8:30 గంటల వరకు కురిసిన వర్షానికి అత్యధికంగా ఖైరతాబాద్ లో దాదాపు 8 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. గోల్కొండలో 7.3 సెంటీమీటర్లు, ఆసిఫ్ నగర్‌లో 7.1, మెహదీపట్నంలో 6.4, సికింద్రాబాద్‌లో 5.8, నాంపల్లి, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో 5 సెంటీమీటర్ల వర్షం కురిసినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో ప్రధాన రహదారులపై వరద నీరు చేరడంతో జీహెచ్ ఎంసీ, డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి ఆ నీటిని నాలాల్లోకి మళ్లించాయి. బేగంపేట వద్ద ప్రధాన రహదారిపై వరద నీటితో వాహనాలు నిలిచిపోగా ఆ సమయంలో అక్కడే ఉన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సిబ్బందిని అప్రమత్తం చేశారు. స్వయంగా వాహనం దిగి వరద నీటిలో నడుచుకుంటూ వాహనాలను క్రమబద్ధీకరించారు. RFO, DFO, DRF సిబ్బందికి సూచనలు చేస్తూ వరద నీరు నిలువకుండా అప్రమత్తం చేశారు. మరోవైపు చాలా ప్రాంతాల్లో వరద నీరు రహదారులపైకి చేరడంతో ఇళ్లకు వెళ్లే సామాన్యులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## మోడీ బలహీనపడితే.. దేశం బలహీనపడ్డట్లే



**వారధి న్యూస్, మేడ్చల్ - మల్కాజ్‌గిరి:**

ప్రధాని నరేంద్ర మోడీ బలహీనపడితే దేశం బలహీనపడ్డట్లుగా ఇవాళ ప్రజలు భావిస్తున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి వరుసగా మూడోసారి ప్రధాన మంత్రి అయ్యింది జవహర్ లాల్ నెహ్రూ తర్వాత నరేంద్ర మోడీ మాత్రమేనని తెలిపారు. మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు భారతజాతి ఔన్నత్యాన్ని ముందుకి కొనసాగించాలంటే మోడీ, బీజేపీకి బలం చేకూర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈటల అన్నారు. శనివారం నాడు మల్కాజ్‌గిరి 137 డివిజన్ వినాయక నగర్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఈటల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 1980లో జన సంఘ్‌గా ఏర్పడ్డ భారతీయ జనతా పార్టీ ఎమర్జెన్సీ కాలంలో ఆనాటి చీకటి రాజ్యాన్ని వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని చెప్పి అందరూ ఐక్యమై జనతా పార్టీ రూపంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడిందన్నారు. ఆ తర్వాత భారతీయ జనతా పార్టీగా ఎదిగి ఈ దేశానికి మొట్టమొదటిసారిగా వాజ్‌పేయి ప్రధాన మంత్రి అయ్యారని.. ఆ తర్వాత 2014లో మోడీ ప్రధానమంత్రి అయిన విషయం మీ అందరికీ తెలుసన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశ ప్రతిష్ట ప్రపంచ చిత్రపటం మీద ఎలా పెరిగిందో ప్రజలు చూస్తున్నారన్నారు. ొన్న పార్లమెంట్లో మొట్టమొదటి సమావేశాలు జరుగుతున్న సమయంలో మళ్లీ భారత ప్రజానీకానికి బాధ వేసిందని.. మోడీకి ఇంకొంచెం బలం ఇచ్చి ఉంటే దేశం సురక్షితంగా, సుభిక్షంగా ఉండేది అనుకుంటున్నారని తెలిపారు. సభ జరుగుతున్న తీరు, పరిణామాలు, పార్లమెంట్‌లో మాట్లాడుతున్న భాష ప్రజలలో ఒక ఆలోచనను కలిగించిందన్నారు. ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నప్పుడు మేము నీకు ఎందుకు ఓటెయ్యాలి అని ఎవరు అనలేదు, మోడీ గారిని గెలిపించుకోవాలి, ఈ దేశానికి బీజేపీనే శ్రీరామరక్ష, నువ్వు కూడా అనుభవం ఉన్నవాడివి అని నన్ను నిండు మనసుతో ఆశీర్వదించారు. మూడు నెలల నుండి నియోజకవర్గంలో తిరుగుతున్న కూడా 20 శాతం తిరగలేకపోయాను. అంత పెద్ద నియోజకవర్గం ఇది. తెలంగాణలో 1/8 వంతు జనాభా మల్కాజ్‌గిరిలోనే ఉన్నారు. మల్కాజ్‌గిరి ఒక మినీ ఇండియా. ఇక్కడ పార్టీ బలంగా ఉంటే రాష్ట్రం మొత్తం మీద కూడా ఇంపాక్ట్ ఉంటుంది. దేశం నుండి వలస వచ్చిన ప్రజలు గొప్పగా ఉంటే మొత్తం ఇండియాలో మల్కాజ్‌గిరి గొప్పతనం తెలిసే ఆస్కారం ఉంటుంది. కాబట్టి సభ్యత్వాలు 10 లక్షలు దాటించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇది ఒకరితో అయ్యేది కాదు కాబట్టి ఎన్నికల్లో ఎలా అయితే మీకు మీరుగా, ఎక్కడికక్కడ మీటింగ్‌లు పెట్టారో అలానే సభ్యత్వాలు కూడా చేయించాలని కోరుతున్నాను. రేవంత్ రెడ్డి గారి చర్యలు ఆహా ఓహో, ఇంత గొప్పవాడు పుట్టలేదు అని కొంతమంది మేధావులు మాట్లాడారు అది మీ అందరికీ తెలుసు. తొండ పరుగు ఎక్కడి వరకు అంటే తొండ పరువు ఏనుగుల వరకు అనేది వెనకట. రేవంత్ రెడ్డి గారి పరుగు ఎక్కడ వరకు అంటే మాకు తెలుసు ఎక్కడ వరకో. 1956 నుండి ఎంతోమంది ముఖ్యమంత్రి మారారు. ఇవాళ ఈయన వచ్చి ఇది బఫర్ జోన్‌లో ఉంది, ఎఫ్‌టీఎల్లో ఉంది అని చెప్పి, హైడ్రాకు అన్ని అధికారాలు ఉన్నాయి ఎవరినైనా, ఎక్కడైనా మేము అరెస్టు చేస్తాం ఏదైనా కూలగొడతాం అంటున్నా మాటలు ఏవైతే ఉన్నాయో... ఇవి పిచ్చి మాటలు తప్ప జ్ఞానం, అవగాహన ఉన్నవాళ్లు, పరిపాలన గురించి తెలిసినవారు ఎవరు ఇలా చేయరు. ఈ చర్యల వల్ల హైదరాబాదులో భూములు కొనుక్కోవడానికి కూడా భయపడుతున్నారు. నేను ఉన్నంతవరకు మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాను. మీరు భయపడాల్సిన అవసరం లేదు.

## ఇది ప్రజా పాలన కాదు.. పడకేసిన పాలన..



మొదటిపేజీ తరువాయి

నిర్వహించిన మీడియా సమావేశంలో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని అన్నారు. రాష్ట్రంలో రూ.2 లక్షల రుణం మాఫీ అయిన ఒక్క రైతును చూపించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. 60 ఏండ్ల సమైక్య పాలనలో అధోగతి పాలైన తెలంగాణను కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిచిందని గుర్తు చేశారు. ఇవాళ దేశంలోనే ధనిక రాష్ట్రాల్లో తెలంగాణ రెండో స్థానంలో ఉందని తెలిపారు. తెలంగాణ కన్నా ముందు దశాబ్దాల క్రితం ఏర్పడిన రాష్ట్రాలు కునారిల్లి ఉన్నాయని .. ఇది కళ్ల ముందు కనిపిస్తుందని చెప్పారు. 10 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.80 వేల కోట్లు అప్పుచేసినా ఏ రంగంలోనూ ఒక గణనీయమైన మార్పు లేదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ పాలనలో అప్పులు చేసి అనేక రంగాల్లో సమూల మార్పులకు బాటలు వేశామని తెలిపారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేసి ఏం చేశారో తెలియదు. కానీ రుణమాఫీ మాత్రం చేయలేదని విమర్శించారు. మొదట రూ.49 వేల కోట్లు రుణమాఫీకి అంచనా వేశారని .. ఆ తర్వాత రేవంత్ రూ.41 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని ప్రకటించారని.. అదే బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లుగా చెప్పారని.. చివరికి రూ.17 వేల కోట్లు మాఫీ చేసి అయిపోయిందని చెబుతున్నారని అన్నారు.

**రైతుభరోసా ఎగ్గొట్టారు..**

పంట కాలం పూర్తవుతున్నా రైతుకు పెట్టుబడి సాయం అందించలేదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్‌లో రూ.2 లక్షల రుణమాఫీ, రైతుభరోసా, పంటల బీమా, పసుపు బోర్డు, చక్కెర ఫ్యాక్టరీ తెరిపిస్తామని గొప్పలు చెప్పారని .. కానీ ఒక్క అడుగు ముందుకు పడలేదని అన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన మూలంగా బీమా కంపెనీలకు లాభం తప్ప రైతులకు ప్రయోజనం ఉండదని చెప్పామని .. కేంద్రమే ఒక కొత్త పథకం తేవాలని అనేకమార్లు విజ్ఞప్తి చేశామని గుర్తు చేశారు. బీమా కంపెనీలు తమ లాభం తప్ప రైతుల లాభం కోసం పనిచేయవని చెప్పామని.. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం బీమా గురించి గొప్పలు చెబుతున్నారని అన్నారు. రైతులకు ఏదో చేయాలన్న ఆలోచనతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ఉన్నప్పటికీ.. ఆయన సూచనలు ఆమోదించే స్థితిలో సీఎం రేవంత్ రెడ్డి లేరని నిరంజన్ రెడ్డి అన్నారు. రైతుభరోసా రైతుకు, కౌలురైతుకు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. కానీ రైతుభరోసా ఎవరు తీసుకుంటారో రైతు, కౌలురైతు తేల్చుకోవాలని కొద్ది రోజుల క్రితం వ్యవసాయ మంత్రి చావు కబురు చల్లగా చెప్పారని విమర్శించారు. తెలంగాణలో కౌలురైతు విధానం, ఆంధ్రాలో కౌలు విధానం వేర్వేరుగా ఉంటాయని కేసీఆర్ గారు శాసనసభలో పలుమార్లు చెప్పిన విషయాన్ని నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. తెలంగాణలో ఏటా పాలుకు ఇచ్చే విధానం ఉంటుందని.. ఆంధ్రాలో కౌలుకు ఇచ్చే విధానం ఉంటుందని చెప్పామన్నారు. కొందరు ఆంధ్రా నేతల చేతుల్లో ఉన్న రైతు సంఘాలు ఈ వాదన తెచ్చాయి .. దానిని కాంగ్రెస్ అందుకుని కౌలు రైతులకు రైతుభరోసా అని బురిడీ కొట్టించిందన్నారు. ఇప్పుడు అసలు విషయం బయటపెట్టి ముసుగు తొలగించిందని చెప్పారు. రైతుబంధు ఎగ్గొట్టి రుణమాఫీకి మళ్లించారని.. ఇప్పుడు రైతుభరోసా పది ఎకరాల వరకే అంటున్నారని నిరంజన్ రెడ్డి అన్నారు. కౌలురైతులకు రైతుభరోసా ఇవ్వమని అంటున్న కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రూ.80 వేల కోట్లు అప్పు చేసినా రైతుభరోసా, రూ.2500 తులం బంగారం, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, విద్యార్థులకు అల్పాహారం అన్నీ మాయమయ్యాయని విమర్శించారు. విజయ డైరీ రైతులకు మూడు నెలలుగా బిల్లులు ఇవ్వడం లేదని నిరంజన్ రెడ్డి అన్నారు. రైతు ఈ దేశ సౌభాగ్యం .. అలాంటి రైతులను రోడ్డెక్కించారని అన్నారు. విజయ డైరీ ప్రభుత్వ డైరీ .. కేసీఆర్ హయాంలో లాభాలు ఎలా వచ్చాయి? ఇప్పుడెలా నష్టాలు వస్తున్నాయని ప్రశ్నించారు. హెరిటేజ్‌కు లాభాలు ఎలా వస్తాయి? విజయ డైరీ ఎలా నష్టపోతుందని నిలదీశారు. పాలరైతులను హెరిటేజ్ వైపు మళ్లించేందుకు కుట్ర జరుగుతుందని ఆరోపించారు. రూ.204 కోట్లతో హెరిటేజ్ తెలంగాణలో పెట్టుబడులు పెడుతుందని అన్నారు. పాలరైతులు రోడ్డెక్కితే ఒక్క మంత్రి కూడా ఎందుకు మాట్లాడటం లేదని నిరంజన్ రెడ్డి నిలదీశారు. అంత తీరిక లేదా అని ప్రశ్నించారు. లొసుగులు ఎత్తిచూపుతున్న ప్రతిపక్షాల మీద వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. విపక్షాలు అధికార పార్టీ మీద ఆరోపణలు చేస్తే వివరణ ఇస్తాయని.. కానీ విచిత్రంగా తెలంగాణలో అధికార పార్టీ నేతలు విపక్షాల మీద దాడి చేస్తున్నారని విమర్శించారు. ఎదుటి వారికి గౌరవం ఇస్తేనే తిరిగి గౌరవం లభిస్తుందని హితవు పలికారు. విచిత్రంగా సీఎం ఇక్కడ నేను తిడతాను గానీ మీరు నా సీటుకు గౌరవం ఇవ్వాలని అంటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధు ఇవ్వలేదని మేం చెప్పిన మాటలే నిజమయ్యాయని నిరంజన్ రెడ్డి అన్నారు. పంటల బీమా విషయంలో ప్రపంచ దేశాల్లో ఉన్న విధానాలను అధ్యయనం చేసి ఒక మంచి పాలసీ తేవాలని ప్రభుత్వానికి, వ్యవసాయ మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. బీమా కంపెనీలు ఎప్పుడూ నష్టపోయి రైతుకు మేలు చేయవని.. ఇది వాస్తవమని అన్నారు. కేసీఆర్ హయాంలో పంటల బీమా కోసం నాలుగేళ్లు రూ.2400 కోట్లు బీమా కంపెనీలకు కడితే రైతులకు తిరిగి రూ.1800 కోట్లే వచ్చాయని నిరంజన్ రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చి 9 నెలలు అయినా ఇప్పటి వరకు రాష్ట్రంలో ఒక్క రైతుకు పంట నష్టం ఇవ్వలేదని తెలిపారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి .. అబద్ధాలతోనే పాలన చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. హైడ్రాతో హైదరాబాద్ ఇమేజ్‌ను.. అడ్డగోలు మాటలతో తెలంగాణ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. ఆక్రమణల తొలగింపు కోసం ఇప్పటికే ఉన్న చట్టాలను గాలికి వదిలేసి హైడ్రా పేరుతో హైప్ సృష్టిస్తున్నారని తెలిపారు. దీనికి ఒక సెక్షన్ మీడియా ఏదో అద్భుతం జరుగుతుంది అన్నట్లు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. గతంలో పెద్ద పెద్ద వారి మీద ఆరోపణలు చేసి .. అధికారంలోకి వచ్చాక నోరు మూసుకోవడం వెనక ఏం జరిగిందని ప్రశ్నించారు. పేదల ఇండ్లను కూలగొట్టి పెద్దలను లొంగ తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ తీరు మార్చుకోకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్



## గాయపడిన విద్యార్థి పరిస్థితిపై ఆరా తీసిన ఏం ఇ ఓ మనోహర్

- ప్రస్తుతం విద్యార్థి పరిస్థితి నిలకడగా ఉంంది.
- వారధి న్యూస్ కథనానికి కదిలిన విద్య యంత్రాంగం
- తక్షణమే స్పందించి చర్యలు తీసుకున్న ఎంఈఓ
- ఇలాంటి దుర్ఘటనలు కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటాం.




**వారధి న్యూస్ షాద్ నగర్:** వెలి జర్ల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థికి తీవ్ర గాయం అయిందని వారధి న్యూస్ పత్రికలో ప్రచురించిన కథనానికి సమాచారం అందుకున్న విద్యార్థి ఇంటిని సందర్శించి గాయానికి గల కారణాలను ఎంఈఓ మనోహర్ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉందని విద్యార్థి తల్లి పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు గాయాలు జరగడం బాధాకరమన్నారు. పాఠశాలలో ఆడుకుంటున్న సమయంలో గాయమైందని ఉపాధ్యాయులకు గాయం ఎక్కడ జరిగిందో సిగ్గు బిడియంతో చెప్పగలేకపోయాడని విద్యార్థి ఐయూస్ తపా స్పష్టం చేశారు. ప్రస్తుతం విద్యార్థికి ఏ ప్రమాదం లేదని వైద్యం అందించిన డాక్టర్ తెలిపారు. అదేవిధంగా ఇలాంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఎంఈఓ మనోహర్ సూచించారు.



## అర్హతలు ఉన్న పదోన్నతులుఇవ్వకపోవడంతో తీరని అన్యాయం

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** GO. MS.NO:342 తేదీ 30.08.1987, ప్రకారం SC & ST ఉపాధ్యాయులకు ఇన్ సర్వీస్ లో పై చదువుల కొరకు రెండు సంవత్సరాలు SA ఫిజికల్ ఎడ్యుకేషన్ చదువుకొనుటకు పూర్తి వేతనంతో కూడిన సెలవులను, డిఈ ఓ (ప్రొసీడింగ్ ) పర్మిషన్ ఇచ్చిన, పదోన్నతులు ఇచ్చే నాటికి కూడా ప్రమోషన్ పొందుటకు అన్నిఅర్హతలు ఉన్న ప్రమోషన్ ఇవ్వలేదని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు విద్యాశాఖ సంచాలకులకు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ సీనియార్టీని పాటించకుండా ప్రమోషన్లు ఇచ్చారని, ప్రస్తుతం హైకోర్టు జస్టిస్ వల్ల కార్తీక్ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ను ఉల్లంఘించడంతోపాటు సహజ న్యాయ సూత్రాలను ఉల్లంఘించడమే కాకుండా చట్ట విరుద్ధం, మరియు ఏకపక్షం, SC &ST ఉద్యోగస్తులను రోస్టర్ లో సీనియార్టీలను పాటించి సిద్ధరతపై ప్రమోషన్ కల్పించగలరని హైకోర్టు ఆర్డర్ ఇవ్వడం జరిగిందని. దీనిపై పాఠశాల విద్యాశాఖ సంచాలకులు హైకోర్టు ఆర్డర్ ను ఇవ్వడం జరిగిందని, దీనిని పరిశీలించి అర్హత కలిగిన ఉపాధ్యాయులను ప్రమోషన్ ఇవ్వగలరని వారు కోరారు.



## కేజీబీవీల అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన పూర్తి

**వారధి న్యూస్ నాగర్ కర్నూల్ బ్యూరో:** నాగర్ కర్నూల్ జిల్లా లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన సిబ్బందిని నియమించేందుకు శనివారం నాగర్ కర్నూల్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని డీఈఓ కార్యాలయంలో 1:3 పిలిచిన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమం పూర్తయిందని బాలిక విద్యా పర్యవేక్షణ అధికారిని శోభారాణి తెలిపారు. కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న 41 బోధన సిబ్బందిలో ఏడు పోస్టుల రిజర్వేషన్లకు సంబంధించిన అభ్యర్థులు అందుబాటులో లేకపోవడంతో ఏడు పోస్టులను క్యారీ ఫార్వర్డ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కేజీబీవీ లో సబ్జెక్టుల వారీగా ఖాళీగా ఉన్న 34 పోస్టులకు సంబంధించి 1:3 ప్రకారం 92 మంది అభ్యర్థులను పిలువగా నేడు 65 మంచి అభ్యర్థులు, అలాగే నాగర్ కర్నూల్ పట్టణంలో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఖాళీగా ఉన్న రెండు పోస్టుల భర్తీకి 5 మంది అభ్యర్థులను పిలువగా నలుగురు అభ్యర్థులు శనివారం నిర్వహించిన ధ్రువపత్రాల పరిశీలనకు హాజరైనట్లు ఆమె తెలిపారు.ఈ ధ్రువపత్రాల పరిశీలనలో సమగ్ర శిక్ష గణాంక అధికారి మధుసూదన్ రెడ్డి, నోడల్ అధికారి కురుమయ్య, సెక్టోరియల్ అధికారులు షర్పుద్దీన్, నూరుద్దీన్,, మురళీధర్ రెడ్డి, యజిఎఫ్ సెక్రటరీ పాండు, సెక్షన్ క్లర్క్ వెంకట్రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23 న చలో సంక్షేమ భవన్ జయప్రదం చేయండి

- హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం 23 న హైదరాబాద్ సంక్షేమ భవన్ ముందు ధర్నా




**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కెవిపిఎస్ వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23వ తేదీన హైదరాబాదులోని సంక్షేమ భవన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్టు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాగర్ కర్నూల్ KVPS.జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న మాట్లాడుతూ 2017 వ సంవత్సరంలో పెంచిన మెస్ చార్జీల ధరలతో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నేడు మార్కెట్లో ఉన్న నిత్యావసరాల ధరలు అధికంగా ఉండడం వలన విద్యార్థులకు మెనూ ప్రకారం మెనూ అందడం లేదని కేవలం ప్రభుత్వం మెనూ చార్ట్ చూపి విద్యార్థుల యొక్క కడుపులను మడుస్తుందని అన్నారు. రాష్ట్రంలో సుమారు 3 లక్షల 30 వేల మంది విద్యార్థులు సంక్షేమ హాస్టల్లో చదువుతున్నారని హాస్టళ్లకు మౌలిక వసతులు శాశ్వత భవనాలు లేకపోవడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు గతంలో ప్రభుత్వం హాస్టల్లో మరమ్మత్తుల కోసం కొంతమేర నిధులను విడుదల చేస్తామని చెప్పి ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. సంక్షేమ హాస్టల్లో అపరిశుభ్రత రాజ్యం ఏలుతుందని విషపురుగులు హాస్టల్ లోకి ప్రవేశించి విద్యార్థులకు హాని తలపెడుతున్నాయని వీటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెరిగిన ధరల ప్రకారం 2500 రూపాయలు మెస్ ఛార్జీలు పెంచాలని. హాస్టళ్లకు పక్క భవనాలు నిర్మించాలని. రాష్ట్రంలో 858 సంక్షేమ హాస్టల్లు అద్దె భవనాలు కొనసాగుతున్నయని వీటికి శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమల సత్యనారాయణ బక్క కృష్ణ.శివరాం, నరేందర్, రాములు, కృష్ణా ,చంద్రయ్య, తదితరులు ఉన్నారు.



## జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చెయ్యాలి

- మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి
- మాజీ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న డిమాండ్ చేస్తూ మాదిగల మేలుకొలుపు యాత్ర ఈనెల 19 న హైదరాబాదులో ప్రారంభమై శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకున్నది.ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ తమ జాతి హక్కుల కోసం మూడు దశాబ్దాలుగా మాదిగలు కొనసాగిస్తున్న ఉద్యమం,ఉమ్మడి రిజర్వేషన్ల విధానాన్ని వ్యతిరేకిస్తూ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మాదిగ జాతి హక్కుల ఉద్యమం రాష్ట్రం రెండుగా విడిపోయి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడి మాదిగల ఉమ్మడి రిజర్వేషన్ల కొట్లాటలో ప్రభుత్వంతో ఇంకా ఇలాగే అలాగే కొనసాగుతూ పోయితుంది.ఎస్సీ లలో తెలంగాణలోని అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలంటూ 30 ఏళ్లుగా మాదిగ ఉద్యమంలో సరికొత్త నినాదంతో తెలంగాణ విద్యార్థి ఉద్యమం నేత డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగ జేఏసీ రాష్ట్రంలో గత 11 నెలలుగా ఉద్యమం చేస్తున్నదని ఆయన అన్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం మాదిగలకు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చేపడితే చాలా తక్కువ శాతం రిజర్వేషన్ అవకాశాలు మాదిగలకు వస్తుందని,వారు అన్యాయానికి రాష్ట్ర మాదిగలు గురి అవుతారు 2011లో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టిన భారత ప్రభుత్వం 2021లో చేపట్ట లేకపోవడం వల్ల మాదిగలకు చాలా అన్యాయం జరుగుతుందని,అంతేకాకుండా అదే అంశంపై చర్చ జరిపి లేకపోవడం రాష్ట్రప్రభుత్వం మాదిగ జనాభా ఎంత అనే అంశంపై చర్చ జరిపి లేక రాష్ట్రంలో దళితుల జనాభా సర్వే చేపట్టి తద్వారా ఈ రాష్ట్రంలో మాదిగలు ఎంత ఉన్నారో వారికి రిజర్వేషన్ అంతా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.1994 జనాభా లెక్కల ప్రకారం ఏబిసిడి వర్గీకరణ చేపడితే ఏ కి 1% అందులో రెల్లి భావూరి చండాల మొదలగు. ఎస్సి బి మాదిగ మాదిగ ఉపకులాలకు 7 శాతం,ఎస్ ఎస్ సి మాల,మాల ఉపకులాల 6 శాతం ఆది ఆంధ్ర,మస్తీ మిథయ్యల్యర్ మొదలగునవి,1 శాతం ఉండగా,2024 ప్రస్తుతం సమగ్ర లెక్కల ప్రకారం, ఎస్సీ ఏ.రెల్లి భావూరి చండాల, దండాసి,దొంబర,మెహతారు,పాకి, మరియు ఇతరులు 1 శాతం, ఎస్ సి బి.మాదిగ మాత్రమే 12 శాతం ఎస్ఎస్సి, మాలలు మాత్రమే 6% ఎస్సీ డి ఆది ఆంధ్ర,ఎస్సీ డి ఆది ఆంధ్ర మిత్రులయ్య వార్ మస్తీ మరియు ఇతరులు 1 శాతం ఉన్నారు.కావున ప్రస్తుత జనాభా దృష్టిలో పెట్టుకొని జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణను చేపట్టి అందులో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రజా,అంబేద్కర్ సంఘాలు,దళిత,ఎమ్మార్పీఎస్ మాదిగ జేఏసీ,తెలంగాణ దండోరా, మాదిగ శక్తి,బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30 వరకు మాదిగల మేలుకొలుపు యాత్ర కొనసాగుతున్నదని కచ్చితంగా ఈ యాత్రపై ప్రభుత్వం ఆలోచించి మాదిగలకు 12 శాతం తో రిజర్వేషన్ జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఎఫ్.రాష్ట్ర కో కన్వీనర్ బోరెల్లి సురేష్ బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ,బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు సాయిబాబు,మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి అభి,మాదిగ జేఏసీనాయకులు కొత్తపల్లి వినోద్, మాదిగ జేఏసీ నాయకులు పరశురాములు,దళిత దండు రాష్ట్ర అధ్యక్షులు బచ్చలకూర బాలరాజు, దళిత దండు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రమళ్ళ మొగులయ్య, దళిత దండు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎత్తపు చంద్ర స్వామి,దళిత దండు పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షులు బచ్చలకూర శివ,దళిత దండు దేవరపాగా రవి తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారుల వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ పరిశీలన

- జిల్లా టీకాల అధికారి డాక్టర్ కె.రవికుమార్ నాయక్

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** బిజినపల్లి మండలం లోని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల కారుకొండ, లింగసానిపల్లి,తాడూరు మండల పరిధిలోని పర్వతాయపల్లి ఆరోగ్య ఉప కేంద్రాలలో శనివారం నాడు చిన్నారులకు జిల్లావైద్య ఆరోగ్య శాఖ ద్వారా నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా టీకాల అధికారి డాక్టర్ కే.రవికుమార్ నాయక్ పరిశీలించారు.ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు.క్షేత్రస్థాయిలో పంపిణీ చేస్తున్న టీకాల నాణ్యతను పరిశీలించారు.చిన్నారులకు ప్రాణాంతక వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్న వాటి వివరాలు వచ్చిన తల్లిదండ్రులు లేదా సంరక్షకులకు తప్పనిసరిగా తెలియపరచి వాటి యొక్క ఫలితాన్ని వారికి తెలియజేయాలన్నారు. తదుపరి వేసేటికా తేదీని సూచించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిడ్ లేవాల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ నారాయణ,ఆరోగ్య విస్తీర్ణ అధికారి బాదం రాజేశ్వర్, వ్యాక్సిన్ ఇంచార్జ్ డి.కుమార్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు విజయ,పద్మ యాదమ్మ, హైమావతి,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఘన నివాళులు

**వారధి న్యూస్, జనగామ** జనగామ జిల్లా కేంద్రంలో శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద పోపో అధికార ప్రతినిధి పిట్టల సతీష్ నేత ఆధ్వర్యంలో బాపూజీకి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పద్మశాలి ఆఫిషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, పద్మశాలి కళ్యాణ మండపం నిర్మాణ కమిటీ చైర్మన్ కె.ఎల్.ఎన్. స్వామి, భారత టీ.సి.సి. సొసైటీ అధ్యక్షులు గుర్రం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేసిన ప్రభుత్వ విప్

- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**వారధి న్యూస్, ఆలేరు:** ఆలేరు నియోజకవర్గంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు గుండాల మండలానికి చెందిన మరిపడిగ గ్రామంలో యాదండ్ల హర్షితతో పాటు మరో నలుగురికి కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా, ఆత్మకూరు, ఆలేరు, గుండాల మండలాల్లోని మరికొంతమంది లబ్ధిదారులకు కూడా చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా అధ్యక్షుడు అందం సంజీవ రెడ్డి, గుండాల మండల అధ్యక్షుడు ఏలూరు రాంరెడ్డి, మరిపడిగ గ్రామ శాఖ నాయకులు గూడెపు కుమార్, దుడుక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు వరం పోషణ్ అభియాన్


- అచ్చం పేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** పౌష్టికార లోపంతో గర్భిణీలు చిన్నారులు అనారోగ్య పాలవుతున్నారని ఈ సమస్యను తొలగించేందుకు సిడిఎస్ ప్రాజెక్టు ద్వారా ప్రభుత్వం పోషణ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అచ్చం పేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ అన్నారు. శనివారంమహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అచ్చం పేట ఆధ్వర్యంలో స్థానిక అంబెడ్కర్ ప్రజా భవన్ లో ఏర్పాటుచేసిన _ _పోషణ్ అభియాన్ కార్యక్రమం లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఐసిడిఎస్ పథకం అంగన్వాడి ద్వారా చేపట్టిన పోషణ్ అభియాన్ కార్యక్రమం ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేస్తుందన్నారు.గర్భిణీలు చిన్నారులు తీసుకునే ఆహారంలో పౌష్టికార ప్రాధాన్యతను గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించడంలో అంగన్వాడీ కార్యకర్తలు వైద్య ఆరోగ్యశాఖ తోపాటు గ్రామంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఆర్డిఓ మాధవి , డి డబ్ల్యు ఓ రాజేశ్వరి, సీడీపీఓ లక్ష్మి ,కమల, పోషణ అభియాన్ కార్యకర్తలు విజ్ఞాన్, ప్రదీప్ , సూపర్వైజర్ లు , అంగన్వాడి టీచర్స్ లు పాల్గొన్నారు.

## వడ్డేమాన్ లో శనేశ్వర స్వామికి తిల,తైలా అభిషేక పూజలు

- పరమశివునికి రుద్రాభిషేక పూజలు

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** బిజినెపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో బాద్రపాదమాసం చవితి శనివారం నాడు శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ శనివారం నాడు వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు,భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకంగా అష్టోత్తర నామాలతో తిలతైల అభిషేక పూజలు చేశారన్నారు.బ్రహ్మ సూత్రం గల పరమ శివుని దర్శనం చేయడం పుణ్యఫలితమని అన్నారు.భక్తుల శనిగ్రహ జన్మరిత్యా గోచార రీత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి,శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వులనూనె, జిల్లేడుపూలు,జమ్మి,జిల్లేడు ఆకులతో ఈరోజు స్వామి వారిని పూజించారని అన్నారు.అనంతరం బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి,నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వి.గోపాలరావు, ఆలయకమిటీసభ్యులు, వీరశేకర్,ప్రభాకర్, పుల్లయ్య,ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు, అధిక సంఖ్యలోపాల్గొన్నారు.



## టీ పి సి సి అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ను కలిసిన సింగాపురం ఇందిరా

**వారధి న్యూస్, స్టేషన్ ఘనపూర్ :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (టీ పి సి సి) అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ను హైదరాబాద్ గాంధీ భవన్లో కలిసిన టీ పి సి సి ప్రధాన కార్యదర్శి, స్టేషన్ఘానపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగాపురం ఇందిరా, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా స్టేషన్ఘానపూర్ నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను బొమ్మ మహేష్ గౌడ్తో చర్చించారు.





## వసతి గృహాలను ప్రారంభించిన మంత్రి సీతక్క

**వారధి న్యూస్, మంచిర్యాల:** ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బీఈడీ కళాశాల లో నిర్మించిన బాలికల నూతన వసతి గృహాన్ని శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రారంభించారు. అనంతరం స్థానిక వికాసం పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





## తిరుపతి లడ్డూ కల్తీ మహా పాపం

**మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్**

**వారధి న్యూస్, న్యూఢిల్లీ:**

తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారం మహా పాపమని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భక్తులకు ఇచ్చే ప్రసాదంలో కల్తీ జరిగిందనే వార్త తనకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని తెలిపారు. హిందువులకు తీర్థ ప్రసాదాల మీద అపార నమ్మకం ఉంటుందని, అలాంటి వాటిలో కూడా అవకతవకలకు పాల్పడటం దురదృష్టకరమని అన్నారు. దేశంలో అనేక ఆలయాల్లో ఇలాంటి సమస్యలే తాండవిస్తున్నాయని ఆరోపించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారిని వదిలిపెట్టకూడదని ఫైర్ అయ్యారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణకు ఆదేశించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని సూచించారు.



## రియల్ ఎస్టేట్ జెఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** మహబూబ్ నగర్ రియల్ ఎస్టేట్స్ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసీ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ని కలిసారు. ఈ సందర్భంగా, రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.సమస్యలలో ప్రధానంగా గ్రామపంచాయతీ లేఔట్స్ లో మిగిలి ఉన్న ప్లాట్లకు కట్ ఆఫ్ డేట్ తో రిజిస్ట్రేషన్లు చేయాలని, డిటిసిపి నిబంధనల ప్రకారము జిపి లేఔట్లను పునరుద్ధరించాలని, అర్హతలు కలిగి ఉన్న లేఔట్స్ మరియు హౌస్ కన్స్ట్రక్షన్ పర్మిషన్లు త్వరగా ఇవ్వాలని కోరారు. అంతేకాక, రియల్ ఎస్టేట్ రంగంలో క్రయ విక్రయాలు లేక ఇబ్బందుల్లో ఉన్నందున స్టాంప్ డ్యూటీలను మార్కెట్ వ్యాల్యూ చార్జెస్ పెంచాలని యోజనను విరమించాలన్న సూచన చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ, "నేను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ MD. అహ్మద్ అలీ, వైస్ చైర్మన్ హైదర్ అలీ, కన్వీనర్స్ చందు యాదవ్, రవి కిరణ్, కృష్ణయ్య, L. రమేష్, ప్రవీణ్ కుమార్, రియాజుద్దీన్, వెంకటేష్ గౌడ్, కిరణ్ కుమార్, రిజ్వాన్, భాను ప్రతాప్, శ్రీనివాసులు, రాకేష్ శ్రీనివాస్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ సిబ్బంది పై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

- నిందితుల పై రౌడీ షీట్స్ తెరిపిస్తాం
- ఆర్టీసీ ఎండి సజ్జనార్

**వారధి న్యూస్, హైదరాబాద్ :** ఆర్టిసి సిబ్బంది పై దాడులకు పాలు పడితే కఠిన చర్యలు ఉంటాయని టీజీఎస్ ఆర్టిసి ఎండి వి సి సజ్జనర్ హెచ్చరించారు. దాడికి పాలుపడ్డ నిందితుల పై పోలీస్ శాఖ సహకారం తో రౌడీ షీట్స్ తెరిపిస్తామని ఆయన స్పష్టం చేశారు. దుండగులు చేతి లో దాడికి గురైన తార్నాక ఆర్టీసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుషాయిగూడ డిపో కు చెందిన డ్రైవర్ ధారావత్ గణేష్ ను స్వయంగా సజ్జనర్ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించాడు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ సిబ్బందికి మేము ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.







# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

- రాజ్యాధికారం వచ్చినప్పుడు బీసీలు అభివృద్ధి చెందుతారు: రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య

**వారధి న్యూస్, హైదరాబాద్:** కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా కాచిగూడలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, "సామాజిక తెలంగాణ సాధనే బాపూజీకి మనం నివాళి అర్పించే మార్గం" అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ బాపూజీ తన స్వగృహం జలదృశ్యాన్ని టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావానికి అంకితం చేయడం ఆయన దార్శనికతను, ధైర్యాన్ని సూచిస్తుందని ప్రశంసించారు.అయితే, తెలంగాణలో బడుగు బలహీన వర్గాలు ఇంకా అణచివేయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. "తెలంగాణ పౌరసమాజం, బాపూజీ జీవితం నుంచి ప్రేరణ పొంది, బహుజన రాజ్యాధికారానికి ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందని" ఆర్. కృష్ణయ్య స్పష్టం చేశారు.



## ఇంటి పరిసర ప్రాంతాలలో నిలువ నీరు ఉండకుండా చూసుకోవాలి

- సిఎంఓ,

**వారధి న్యూస్, పెబ్బేరు:** పెబ్బేరు మండలంలోని యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ కమ్యూనిటి మొబిలైజేషన్ కోఆర్డినేటర్ (సిఎంఒ) యుగంధర్, పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండల విద్యాశాఖ అధికారి జయరాములు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహ రావు సందర్శించారు. పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో పాల్గొన్నారు. సంధర్బంగా వారు మాట్లడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ప్రగతికి సంబందించిన పలు అంశాలపై తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సూచనలు యిచ్చారు. విద్యార్థుల యొక్క ప్రగతిని తల్లిదండ్రుల ముందు ప్రదర్శించడం జరిగిందనీ అన్నారు. అదేవిధంగా వర్షాకాలంలో వ్యాధులు సోకకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు, ముఖ్యంగా ఇంటి పరిసర ప్రాంతాల్లో నిలువ నీరు ఉండకుండా చూసుకోవాలని లేనిచో నిలువ నీటిలో దోమలు మొదలైన క్రిమి కీటకాలు పెరిగి మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి వైరల్ జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందని తెలియజేశారు. జలుబు, దగ్గు లేదా జ్వరంగా ఉన్నప్పుడు పిల్లలు కచ్చితంగా మాస్కు ధరించాలని సూచించారు, వర్షాకాలంలో నీటిని కాచి చల్లారాక వడపోసి తాగడము, చేతులను శుభ్రంగా ఉంచుకోవటం, పౌష్టికాహారం తీసుకోవటం మొదలైన అంశాల గురించి వివరించడం జరిగింది. ప్రతి పేరేంట్ మొబైల్ లో ఇంటింటా చదువుల పంట (ఐ సి పి) యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ , ఉన్నత పాఠశాల లో ఉన్నతి మరియు లక్ష్య కార్యక్రమాలను తప్పనిసరిగా అమలు చేయాలని , పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకర్ గౌడ్, హుస్సేన్,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీతాఫల్ మండి లో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులు

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** సికింద్రాబాద్ సీతాఫల్మండి డివిజన్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రధానాచార్యాలు డాక్టర్ ఎం. రామచంద్రం తెలిపారు . ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 22 లో పు సాయంత్రం 5 గంటల లోపల దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం కళాశాలకు రావాలని సూచించారు.




## ఓపెన్ డిగ్రీ ప్రవేశాల దరఖాస్తు గడువు పొడిగింపు

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2024 25 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాల దరఖాస్తు గడువును సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్లు ఎన్టీ ఆర్ జిడిసిడబ్ల్యూ ప్రిన్సిపల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. మరింత సమాచారం కోసం విద్యార్థులు www.braou.ac.in వెబ్సైట్ ను సందర్శించవచ్చని, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తమ కళాశాల లేదా చరవాణి నెంబర్ 738292975 7ను సంప్రదించవచ్చని ఆయన సూచించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఎంఎస్ఎంఈ పాలసీ ప్రకారం వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేసిన ఎన్ పి ఆర్ డి కమిటీ సభ్యులు

**వారధి న్యూస్, షాద్ నగర్:** తెలంగాణ ఎంఎస్ఎంఈ2024 పాలసీలో వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేయాలని శనివారం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ మెమొరండం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...2016 RPD చట్టాన్ని ఉల్లంగించిన ఎమ్మెస్ ఎం ఇ పాలసీ సవరణ చేసి వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని వినతి పత్రంలో పొందుపరిచిన అంశాలను వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ ఎంఎస్ఎంఈ2024 పాలసీలో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ అమలు చేయాలని,2016 ఆర్పిడి చట్టానికి భిన్నంగా పాలసీ ఏర్పాటు చేయడం సరైంది కాదని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ పేర్కొంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు 2024 పేరుతో పాలసీ ప్రకటించడం జరిగింది. 4000 కోట్లు నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించారు . 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రభుత్వ పథకాల్లో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ అమలు చేయాలి.కానీ తెలంగాణ ఎంఎస్ఎంఈ2024 పాలసీలో వికలాంగులకు ఎలాంటి రిజర్వేషన్ కల్పించకుండా కాలయాపన చేశారని విమర్శించారు .ఎస్సీలకు 14.94 శాతం, ఎస్టీ లకు 8.75 శాతం,ఓబిసి లకు 27.69 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని పాలసీలో ప్రకటించారు. కానీ వికలాంగులకు ఇవ్వవలసిన 5 శాతం రిజర్వేషన్స్ పాలసీలో ఎందుకు ప్రకటించలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు .దళిత, గిరిజన, మహిళల అభివృద్ధి గురించి మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం 43.02 లక్షల మంది ఉన్న వికలాంగుల అభివృద్ధి గురించి ఎందుకు మాట్లాడడం లేదు. పరిశ్రమల ఏర్పాటులో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలి.చట్టాలు అమలు చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వమే చట్టాన్ని ఉల్లంగిచడం ఎంత వరకు సమంజసం కాదని హితావు పలికారు.వికలాంగులలో నైపుణ్య అభివృద్ధి కోసం ప్రత్యేక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేయాలి. ఎమ్మెస్ ఎం ఇ పాలసీ ప్రకారం 2024 లో వికలాంగులకు దక్కల్సిన హక్కులు కల్పించి భాగస్వామ్యం చేయాలి. వికలాంగులకు భాగస్వామ్యం లేకుండా పాలసీ ఏర్పాటు చేయడం అంటే వికలాంగుల పట్ల వివక్షత పాటించడమే అవుతుందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెస్ ఎంఈ 2024 పాలసీని సవరణ చేసి వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యా ప్తంగా విస్తృతంగా ఉద్యమం కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వనికి హెచ్చరించారు.





## చిన్న పిల్లల్లోనే దేవుణ్ని చూస్తా..

- వారి సేవ కోసం ఏదైనా చేస్తా
- వచ్చే ఏడాది షూలతో పాటు స్కూల్ బ్యాగులు ఇస్తా
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, చిన్న పిల్లల్లోనే దేవుణ్ని చూస్తానని, వారి సేవ కోసం ఎంత సమయమైనా కేటాయిస్తానని అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బూట్లను పంపిణీ చేస్తున్నామని, వచ్చే ఏడాది నుంచి షూలతో పాటు స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్లు కూడా అందజేస్తామని ప్రకటించారు. మిడ్జిల్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు శనివారం ఆయన బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దిగువ మధ్యతరగతి తల్లిదండ్రులు అప్పులు చేసి పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తున్నారని, కానీ ఆర్థికంగా బలహీనమైన తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపుతున్నారని చెప్పారు. తన పాదయాత్రలో కాళ్లకు చెప్పులు లేకుండా విద్యార్థులు టెండలో నడుస్తున్న దృశ్యం చూసిన తర్వాత వారికి షూలను అందజేయాలని నిర్ణయించుకున్నానని చెప్పారు.

ఈ విధంగా, జడ్చర్ల నియోజకవర్గంలోని 27,000 మంది విద్యార్థులకు సొంత నిధులతో బ్రాండెడ్ షూలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. వచ్చే ఏడాది నుంచి ప్రతీ విద్యార్థికి స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్లు కూడా అందిస్తామని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు.ఇప్పటికే తమ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడం కోసం ప్రగతిశీల చర్యలు తీసుకుంటున్నామని, తాగునీరు, తరగతి గదులు, ప్రహారీ గోడలు వంటి అవసరమైన వసతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజు నాయక్, ఎంఇఓ మంజులాదేవి, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు శివకుమార్, మిడ్జిల్ మండల కాంగ్రెస్ నాయకులు అల్వాల్ రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు



5
ఆదివారం,
22.09.2024
వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్

# ఢిల్లీ కొత్త సీఎంగా ఆతిశీ ప్రమాణస్వీకారం

- అతి తక్కువ వయసులోనే పగ్గాలు
- ఆమెతో పాటు ఐదుగురు మంత్రుల ప్రమాణం



**వారధి న్యూస్, న్యూఢిల్లీ:** ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా ఆప్ నేత ఆతిశీ ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో శనివారం సాయంత్రం ప్రమాణం చేయించారు. ప్రస్తుతం ఆతిశీ ఆర్థిక, విద్య, పీడబ్ల్యూడీ, రెవెన్యూ సహా పలు శాఖలకు మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఆమెతో పాటు మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. కేజ్రీవాల్ రాజీనామా చేయడంతో ఆప్ ఎమ్మెల్యేలు ఆతిశీని సీఎంగా ఎన్నుకున్నారు. దీంతో దేశ చరిత్రలో ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించిన 17వ మహిళగా ఆతిశీ నిలిచారు.అయితే ఫిబ్రవరిలో జరిగే ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఆప్ జాతీయ సమన్వయకర్త కేజ్రీవాల్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని సీఎం ఆతిశీ ప్రజలను కోరారు. ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తొలిసారి మాట్లాడిన ఆమె, బీజేపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మాజీ సీఎం కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా బీజేపీ కుట్ర పన్నినట్లు ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఆప్‌ను గెలిపించకుంటే ఇప్పుడు అమలవుతున్న పథకాలను బీజేపీ రద్దు చేస్తుందని ఆతిశీ పేర్కొన్నారు. అత్యంత పిన్న వయసులోనే ఢిల్లీ ముఖ్యమంత్రిగా చేపట్టనున్న మహిళగా కూడా ఆతిశీ నిలిచారు. ఢిల్లీకి 15 ఏళ్ల పాటు వరుసగా షీలా దీక్షిత్ ముఖ్యమంత్రిగా సేవలందించారు. 1998 నుంచి 2013 వరకు మూడు పర్యాయాల పాటు ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను అధికారానికి దూరం చేసి ఆప్ గద్దెనెక్కింది. జాతీయ రాజకీయాల్లోకి రాక ముందు 1998లో సుష్మా స్వరాజ్ కేవలం 52 రోజుల పాటు సేవలందించారు. షీలాదీక్షిత్ సీఎంగా బాధ్యతలు చేపట్టే నాటికి ఆమె వయసు 60 ఏళ్లు. సుష్మాస్వరాజ్ 46 ఏళ్లకే సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఆతిశీ మాత్రం 43 ఏళ్లకే సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అతి తక్కువ వయసులోనే ఈ పగ్గాలు అందుకున్నారు. అదే సమయంలో ప్రస్తుతం దేశంలో పశ్చిమ బెంగాల్ మినహా ఏ రాష్ట్రంలోనూ మహిళా సీఎంలు లేరు. దీంతో మమతా బెనర్జీ తర్వాత రెండో మహిళా సీఎంగా ఆతిశీ వ్యవహరిస్తున్నారు. గతంలో మెహబూబా ముఫ్తీ (జమ్మూకశ్మీర్), మాయావతి (యూపీ), రబ్రీ దేవి (బిహార్), జయలలిత (తమిళనాడు) తదితరులు ముఖ్యమంత్రులుగా బాధ్యతలు నిర్వహించారు.



## మరణించిన సుజాత కుటుంబానికి అండగా తలసాని శ్రీనివాస్ యాదవ్

- కొంత ఆర్థిక సాయం అందజేత

**వారధి న్యూస్, హైదరాబాద్ :** బన్సీలాల్ పేట్ డివిజన్ కు డివిజన్ కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకురాలు సుజాత ఇటీవల మరణించిన విషయం తెలిసినదే. పార్టీ కి సేవలందిస్తూ అకాల మరణం చెందిన సుజాత కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు కొంతమేర ఆర్థిక సాయం అందజేశారు. సుజాత పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, వారికి కావాల్సిన ప్రోత్సాహం మన పార్టీ అండగా ఉంటుందని తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకట్ రాజన్, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## 111 డాక్టరేట్స్ తో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్సులో 4 సార్లు చోటు

- అత్యంత ప్రతిభాశాలి డాక్టర్ సాగి సత్యనారాయణ
- ఆస్కార్ ఇన్ ఎక్సెలెన్సీ దక్కించుకున్న ఘనాపాఠి
- నంది అవార్డు అందజేసిన తెలంగాణ ప్రభుత్వం



**వారధి న్యూస్,హైదరాబాద్ :** స్వల్ప వ్యవధిలో అనేక గ్రంధాలు రాసిన జ్ఞానయోగివివిధ అంశాలకు సంబంధించి డాక్టర్ సాగి సత్యనారాయణ ప్రతిభాపాఠవాలకు అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ గుర్తింపు లభించింది. భారత ప్రతి భారత్న అంటూ ఆస్కార్ సంస్థ ఆయన పై ప్రశంసల జల్లు కురిపించింది. వివిధ అంశాల పై ఆయన రాసిన పుస్తకాల పేర్లను ప్రస్తావిస్తూ 2020. డిసెంబర్ 25న ఆస్ట్రేలియాలో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారం ప్రకటించింది.ఈ మేరకు ఆస్కార్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ డైరెక్టర్ గాఫ్లీ ఓ పత్రం పంపారు. మల్కాజ్‌గిరి నివాసి డాక్టర్ సాగి సత్యనారాయణ. వైద్యుడిగా కొనసాగుతూనే మూడు దశాబ్దాల కాలంలో ఆధ్యాత్మికం, వైద్యం, జ్యోతిష్యం,యోగ తదితర అంశాలపై తెలుగు ఆంగ్ల భాషల్లో 180 పుస్తకాలు రచించారు. వీటి ద్వారా ఇప్పటివరకు నాలుగు గిన్నిస్ రికార్డులను దక్కించుకున్నారు. తొలి గిన్నిస్ రికార్డును 2016 జనవరి 28న అందుకోగా రెండోది అదే ఏడాది ఆగస్టులో వచ్చింది. మూడో గిన్నిస్ రికార్డును 2019 అక్టోబర్ 3వ తేదీన దక్కించుకున్నారు. 2022 ఆగస్టు 22న నాలుగోసారి గిన్నిస్ వరల్డ్ రికార్డును సాధించారు. ప్రపంచవ్యాప్తంగా అనేక విశ్వవిద్యాలయాలనుంచి అత్యధికంగా 111 డాక్టరేట్లను పొందారు డాక్టర్ సాగి సత్యనారాయణ. ఇదంతా కేవలం 41 ఏళ్ల వ్యవధిలోనే సాధించారు. ఇప్పటివరకు అత్యధికంగా 180 గ్రంధాలను రచించారు. మొత్తం 111 డాక్టరేట్లను ఆయన సొంతం చేసుకున్నారు. వైద్యుడిగా కొనసాగుతున్న ఈ డాక్టరేట్ల డాక్టర్‌ను ఈ సందర్భంగా సన్మానించాయి.

## ఉప్పల్ పోలీస్ స్టేషన్ పై యూట్యూబ్, ఇంస్టాగ్రామ్ రీల్

- ఆ పై సోషల్ మీడియాలో పోస్ట్
- యూట్యూబర్ బల్వీర్ సింగ్ పై కేసు నమోదు
- అనుమతి లేకుండా ఆకతాయి చేష్టలు చేస్తే కఠిన చర్య
- ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి హెచ్చరిక



**వారధి న్యూస్, హైదరాబాద్ :** ఉప్పల్ పోలీస్ స్టేషన్ మొదటి గేట్ దగ్గర యూట్యూబర్ చిలక నగర్ కు చెందిన బల్వీర్ సింగ్ ఇద్దరు మిత్రుల తో కలిసి పోలీసుల పై వీడియో తీసి రీల్ క్రియేట్ చేశాడు. అనంతరం అనుచితంగా ఉన్న వీడియో ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ రీల్ కి సంబంధించిన విడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దీనికి సంబంధించిన బల్వీర్ సింగ్, తన ఇద్దరు మిత్రుల పై ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశామని ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి తెలిపారు. యూట్యూబర్ బల్వీర్ సింగ్ మన మిత్రులు ఇద్దరు వ్యక్తుల తో కలసి ఏలాంటి అనుమతి లేకుండా ఉప్పల్ పోలీస్ స్టేషన్ కాంపౌండ్ లో రీల్ తీసి పోలీసు వారి పట్ల అనుచితంగా ఉన్న వీడియో ను యూట్యూబ్, ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ చేశాడు . దీనికి సంబంధించిన ఒక వీడియో వైరల్ కావడంతో ఉప్పల్ పోలీస్ స్టేషన్ సిఐ ఎలక్షన్ రెడ్డి పోలీసుల పై అనుచితంగా ప్రవర్తించినందుకు ఏ1 గా బల్వీర్ సింగ్ తో పాటు మరో ఇద్దరి వ్యక్తుల పైన పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారుల పై అనుమతులు లేకుండా ఎవరైనా ఇటువంటి ఆకతాయి, అల్లరి చేష్టలకు పాల్పడే అలాంటి వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఎలక్షన్ రెడ్డి హెచ్చరించారు.



## వ్యవసాయ మార్కెట్ నూతన డైరెక్టర్లను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలోని గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల నియమించిన నూతన మార్కెట్ కమిటీలో అమ్రాబాద్ మండలానికి చెందిన అచ్చం పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటయ్య, మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హనుమంతురెడ్డి, దాసరి బాలమణి అంబనారాయణ,ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా నియమించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మరియు,సిబిఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మన్ననూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,స్థానిక ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు



## గంజాయి డ్రగ్స్ ని నిర్మూలిద్దాం

- మత్తు పదార్థాలనుండి -యువతరాన్నికాపాడుకుందాం
- నవ సమాజాన్ని నిర్మిద్దాం
- అచ్చం పేట సి ఐ రవీందర్

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని ప్రగతి బీఈడి కళాశాలలో డ్రగ్స్, గంజాయి పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అచ్చంపేట సీఐ రవీందర్ టౌన్ ఎస్ఐ ఇందిర,ట్రస్మా ప్రైవేట్ స్కూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై అలరాజు సోషల్ సర్వీస్ సామాజిక కర్త నూకల శంకర్ బాబు కళాశాల ప్రిన్సిపల్ జగపతి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ మరియు ఎస్సై ఇందిర మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని అన్నారు. దేశంలో వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు నైపుణ్యం అవసరం ఉందని అన్నారు. గంజాయి డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత శక్తి పెడదారి పడుతుందని అన్నారు.డ్రగ్స్, గంజాయి వాడటం వంటి మత్తు వ్యసనాలకు దూరం చేయకుండా సమాజం అభివృద్ధి చెందని వారు సూచించారు. బడి పిల్లల నుండి యూనివర్సిటీ స్టూడెంట్ దాకా రోజు కూలి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు మరియు సినీ ప్రముఖులు వ్యాపారవేత్తలు ఈ మత్తు బానిసలు అవుతున్నారని వారు గుర్తు చేశారు.నేటి సమాజంలో గంజాయి కొనడానికి డబ్బులు ఇవ్వలేదని కన్నవారిని కడతేర్చిన ఉదంతాలు ఎన్నో సమాజంలో కనిపిస్తున్నాయని వారు అన్నారు. డ్రగ్స్ కి అలవాటు పడిన వారికి మానవ ప్రపంచంతో సంబంధాలు ఉండవని మంచి చెడు విచక్షణ కనిపించదని వారు అన్నారు. నేటి యువత డ్రగ్స్ మాయలో పడి అక్రమ వినియోగానికి చట్టవిరుద్ధమైన డ్రగ్స్ రవణకు పాల్పడుతున్నారని వారు గుర్తు చేశారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సైదులు మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి సమస్యకు శాశ్విత పరిష్కారాలు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. విద్యార్థులకు యువతకి ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.విద్యాసంస్థల దగ్గర ఉండే చిన్న చిన్న దుకాణాల దారులకు సైతం డ్రగ్స్ గంజాయి అమ్మితే కఠినమైన చర్యలు ఉంటాయని వారికి హెచ్చరించాలని కోరారు పట్టణాలలో గ్రామాలలో డ్రగ్స్ గంజాయి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు సుల్తాన్ రవి శివ రాజు శంకర్ మహేష్ పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు రైతు మృతి

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** పిడుగుపాటుకు రైతు మృతి చెందిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం లోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రాముడు (46)పొలంలో పశువులను మేపుతుండగా ఒకసారిగా కురిసిన ఉరుములు మెరుపులతో కూడిన వర్షంలో భారీ శబ్దం వచ్చి పిడుగు పడింది చేతిలో ఉన్న సెల్ ఫోన్ పేలిపోవడం జరిగింది దీంతో రాముడు అక్కడికక్కడే మృతి చెందాడు ఈ మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు పిడుగుపాటుతో రాముడు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అల్ముకున్నాయి



## ధన్వాడ పెద్ద చెరువు లో చేప పిల్లల విడుదల

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** నారాయణ పెట్ జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని పెద్ద చెరువు లో నీరటి నర్సింలు నాయుడు ముదిరాజ్ నారాయణపేట జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో చెరువు లోకి చేప పిల్లలను విడుదల చేసారు ఈ కార్యక్రమంలో నీరటి నారాయణ, ముత్యం రాములు, సంద బాలరాజ్, భాస్కర్, చరణ్ దాస్, రాజు, సుధాకర్, మహేష్ పాల్గొన్నారు



## పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, డైరెక్టర్లను సన్మానించిన ఎమ్మెల్యే

**వారధి న్యూస్, వనపర్తి :** పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, డైరెక్టర్లు వీరపాగ ఆంజనేయులు, నరసింహనాయుడు, మోతె రాములు, రామకోటి, రామన్ గౌడ్ లను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా, అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి మాట్లాడుతూ, తమపై ఉంచిన బాధ్యతను నెరవేర్చడంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్నదాతలతో నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామన్నారు. డైరెక్టర్లు కూడా తమకు గౌరవం ఇచ్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ నుంచే సన్న వడ్లకు 500 రూపాయల బోనస్

- హైడ్రా బలోపేతంకు క్యాబినెట్ నిర్ణయం
- పలు కీలక నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం



**వారధి న్యూస్, వనపర్తి :** రానున్న ఖరీఫ్ సీజన్ నుంచే సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం రాష్ట్ర రైతాంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం అన్నారు.క్యాబినెట్ తీసుకున్న పలు కీలక నిర్ణయాలను ఆయన ప్రశంసించారు. మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం, తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరును ఆమోదించడం హర్షించదగిన విషయాలని అన్నారు.అలాగే, చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా వ్యవస్థను బలోపేతం చేయడం, చట్ట సవరణకు క్యాబినెట్ ఆమోదం తెలపడం సాహసోపేత నిర్ణయమని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్ల ఏర్పాటు, 24 గంటలు అత్యవసర సేవలు అందించే పోలీసుల కోసం ఆరోగ్య భద్రత స్కీం ప్రారంభించడం వంటి నిర్ణయాలు ప్రభుత్వం తీసుకున్న దృఢతను ప్రతిబింబిస్తాయని చెప్పారు. వైద్య కళాశాలల్లో 3,000 మంది సిబ్బందిని నియమించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలపడం గర్వకారణమని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు.



## ప్రతి విద్యార్థినీ పాఠశాల శ్రమదానంలో పాల్గొనాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ కరుణ శ్రీ

**వారధి న్యూస్, పెబ్బేరు:** కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు పురపాలక సంఘం లోని కస్తూర్బా గాంధీ పాఠశాల లో స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ మాట్లాడుతూ విద్యార్థినిలు అందరూ కూడా వారం లో రెండు గంటలు స్వచ్ఛందంగా పరిసరాల పరిశుభ్రత కు పాటుపడాలని, అందుకు స్కూల్ లో శ్రమదానం చేయాలని బాలికలకు సూచించారు. అలాగే అందరికీ తడి చెత్త, పొడి చెత్త మరియ హానికరమైన చెత్త పైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్లాస్టిక్ పైన రెడ్యూస్, రీ యూజ్, రీసైకిల్ సిద్ధాంతాన్ని పాటించాలని చెప్పారు. బాల బలికలందరు కూడా బాగా చదువుకొని ఉన్నత స్థానాలకి వెళ్లాలని అన్నారు. అనంతరం విద్యార్థినిలతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. స్కూల్ అభివృద్ధి కి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కర్రె స్వామి, మున్సిపల్ కమిషనర్ కె. అదిశేషు, స్కూల్ ప్రిన్సిపల్ పద్మ, టీచర్ లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, వార్డు ఆఫీసర్ ఉమావతి, రాజు మరియు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



6
ఆదివారం,
22.09.2024

# వారధి
తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

GENERAL NEWS
జనరల్ న్యూస్



## వనపర్తి ప్రభుత్వ కళాశాలలోని విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలి

- దయానంద్ ముదిరాజ్

**వారధి న్యూస్, వనపర్తి టౌన్:** వనపర్తి పట్టణ ప్రభుత్వ కళాశాలలోని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నీ వసతులు కల్పించాలని దయానంద్ ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం వనపర్తి ప్రభుత్వ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 600 మంది పైగా విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని, కళాశాల లో విద్యార్థులకు తగ్గ అధ్యాపకులు లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. విద్యార్థులకు సరిపడ బెంచిలు లేవని, త్రాగటానికి మంచి నీరు కూడా లేకపోతే ,అధికారులు నామమాత్రం పర్యవేక్షణ చేయడమేంటని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కళాశాలలో నిరుపేద, బడుగు బలహీన మారు మూల ప్రాంతాల నుంచి విద్యార్థులు వస్తారని వారికి సరైన వసతులు కల్పించకపోతే చదువుపై దృష్టి ఎలా పెడతారని ప్రశ్నించారు. ప్రభుత్వాలు విద్యకు ప్రాధాన్యత అంటున్నా గ్రౌండ్ లెవెల్ లో ఎలాంటి ప్రాథమిక లేదన్నారు.తక్షణమే జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిదులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల సమస్య లపై స్పందించాలని కోరారు.



## ఐఎంఏ వనపర్తి జిల్లా నూతన కమిటీ

**వారధి న్యూస్, వనపర్తి:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వనపర్తి జిల్లా నూతన అధ్యక్షుడిగా ప్రముఖ పిల్లల వైద్యుడు డాక్టర్ పి. జె. బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో తరుణి బ్యాంకెట్ హాల్ లో జరిగిన ఐఎంఏ సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయి.

ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఇంద్రనీల్, జిల్లా ఉపాధ్యక్షులుగా డాక్టర్ భరత్ కుమార్, కోశాధికారిగా డాక్టర్ మోహన, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ చైతన్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఐఎంఏ సీనియర్ నాయకులు అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్షుడు డాక్టర్ పి. జె. బాబు మాట్లాడుతూ, ఐఎంఏ బలోపేతానికి కృషి చేస్తానని, వైద్యుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలిపారు.అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వనపర్తి జిల్లా వైద్యులకు పరిచయం చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.



## తెలంగాణ ఉద్యమానికి ఆదిగురువు కొండా లక్ష్మణ్ బాపూజీ

**వారధి న్యూస్, వనపర్తి:** తెలంగాణ బోలతనాన్నిగా నిలిచిన కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డి పాల్గొని ఆయనకు ఘనంగా స్మరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ తొలి మరియు మలిదశ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఉపసభాపతిగా మరియు మంత్రిగా పనిచేసి, తన మంత్రిపదవిని త్యాగం చేసి తెలంగాణ రాష్ట్ర స్థాపన కోసం నిరంతరం పోరాటం చేసిన మహనీయుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కృష్ణా నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కూడా పాల్గొన్నారు.



## ఆదివాసి మహిళపై అత్యాచారం నిరసనగా మందమర్రిలో బంద్

**వారధి న్యూస్, మందమర్రి:** ఆదివాసి మహిళపై జరిగిన అత్యాచారాన్ని నిరసిస్తూ శనివారం మందమర్రి పట్టణ వ్యాప్తంగా ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆదివాసి సంఘం నాయకులు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఘోరంపై తక్షణమే స్పందించి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదనంగా, వన్ ఆఫ్ సెవెంటీ చట్టాన్ని మందమర్రి పట్టణంలో కఠినంగా అమలు చేయాలని వారు పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆదివాసీ భూములను ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారని, వారికి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం నాయకులు, పట్టణంలోని ప్రముఖులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించిన జిల్లా యువమోర్చా

- బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్





**వారధి న్యూస్, వనపర్తి టౌన్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని జరుగుతున్న సేవా మహాయజ్ఞంలో భాగంగా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని జిల్లా అధ్యక్షులు డి .నారాయణ, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా డి.నారాయణ,ఆర్. లోక్నాథ్ రెడ్డిలు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి జన్మదినమైన సెప్టెంబర్ 17 నుండి వారం రోజులపాటు (సేవా సప్తాహ్) సేవా మహాయజ్ఞం లో భాగంగా యువమోర్చా ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ గారి అభిమానులు మరియు యువతను పెద్ద ఎత్తున సమీకరించి మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి ఆ యూనిట్లను రెడ్ క్రాస్ మరియు ఇతర బ్లడ్ బ్యాంకులకు అందజేయాలని రాష్ట్ర అధ్యక్షుల పిలుపుమేరకు వనపర్తి జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకాపు మాధవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, జిల్లా కోశాధికారి భాసెట్టి శ్రీనివాసులు, యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు,జిల్లా అధికార ప్రతినిధి & మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రవి జీ నాయక్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు.



## అధిక పని భారంతో ఏఈఓలు

- 49 రకాల రెగ్యులర్ విధులతో పాటు అదనపు బాధ్యతలు
- ఒకే ఏఈఓకి 8,500 ఎకరాల భూమి పర్యవేక్షణ
- వీఏఏల నియామకం కోసం రాష్ట్ర ఏఈఓ సంఘం డిమాండ్
- విధులు నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న ఏఈఓలు
- తక్షణ చర్యల కోసం గోవింద్ నాయక్ దృష్టికి సమస్యలు

**వారధి న్యూస్, వనపర్తి:** వృత్తిపరమైన అధిక పని భారంతో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. 49 రకాల రెగ్యులర్ విధులు ఉన్నప్పటికీ, అదనంగా మరి కొన్ని బాధ్యతలు చేపట్టవలసి రావడంతో ఈ సమస్య ఏర్పడిందని ఏఈఓలు తెలిపారు. ఐదు నుంచి ఆరు రెవెన్యూ గ్రామాలకు చెందిన సుమారు 8,500 ఎకరాల సాగు భూమికి కేవలం ఒక్క ఏఈఓ మాత్రమే ఉండడం వల్ల పని భారం మరింత పెరిగిందని వారు చెప్పారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు వీఏఏలను (వ్యవసాయ సహాయకులను) వెంటనే నియమించాలని రాష్ట్ర ఏఈఓ సంఘం డిమాండ్ చేసింది. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ కి ఈ అంశాన్ని ముందుగానే తెలియజేసిన ఏఈఓలు, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక వ్యవసాయ కార్యక్రమాలలో ఏఈఓలు కీలక పాత్ర పోషిస్తుండగా, వీరి సమస్యలు పరిష్కరించకపోతే వ్యవసాయ రంగంలో ప్రతికూల ప్రభావాలు ఏర్పడవచ్చని ఏఈఓల సంఘం హెచ్చరించింది.





## సమస్యల వలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల



**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలతో తీవ్రంగా సతమతమవుతోంది అని అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) వనపర్తి జిల్లా కన్వీనర్ సాతర్ల అర్జున్ తెలిపారు. వనపర్తి జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కళాశాలలో విద్యార్థులు తాగునీటి సమస్యతో బాధపడుతుండగా, మినరల్ వాటర్ మిషన్‌లు ఉన్నప్పటికీ అవి పనిలోకి రాకపోవడం పెద్ద సమస్యగా మారిందని పేర్కొన్నారు.సరైన బాత్రూమ్‌లు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్కావెంజర్ సిబ్బంది లేక టాయిలెట్లు మరియు బాత్రూమ్‌లు వినియోగించడానికి వీలుకాకుండా మారాయని, బాత్రూంల నుంచి వాననీరు గోడల నుంచి లీకై నేరుగా తరగతి గదుల్లోకి రావడం, ఆ దుర్వాసన కారణంగా విద్యార్థులు చదవలేని పరిస్థితి ఏర్పడిందని వివరించారు.అదేవిధంగా, వర్షం వచ్చినప్పుడు తరగతి గదుల్లో పైకప్పు లీకేజీ జరిగి, విద్యార్థులు తరగతులు వినడానికి కూడా ఇబ్బంది పడాల్సి వస్తోందని, పైకప్పు పెచ్చులు ఊడిపడి విద్యార్థులపై పడే ప్రమాదం ఉందని అర్జున్ గారు తెలిపారు. ఈ సమస్యలు అధికారం ఉన్నవారు పట్టించుకోకపోవడంతో విద్యార్థుల స్థితి మరింత దారుణంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యలను పరిష్కరించకపోతే ఏబీవీపీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని అర్జున్ గారు హెచ్చరించారు. ఈ సమావేశంలో వనపర్తి నగర కార్యదర్శి జ్ఞానేశ్వర్, కార్తీక్, బంటి, యశ్వంత్ మరియు ఇతరులు పాల్గొన్నారు.





## కోకాపేట్‌లో అక్రమ నిర్మాణాలపై కూల్చివేత

**వారధి న్యూస్, గండిపేట:** గండిపేట మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని స్పష్టం చేశారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్ లో జరిగిన కోరడా చర్యలో, సర్వే నెంబర్ 147లో ఉన్న అక్రమ నిర్మాణాలను గుర్తించి, జేసీబీ సహాయంతో కూల్చివేత చేపట్టారు.800 గజాల స్థలంలో నిర్మించిన ఈ అక్రమ కట్టడాలను కూల్చడానికి ఆర్ఐలు సురేష్ మరియు విక్రమ్‌రెడ్డిలు చర్యలు తీసుకున్నారు. నార్సింగి పోలీసుల భారీ బందోబస్తు కింద ఈ కూల్చివేత నిర్వహించబడింది. కబ్జాదారులపై చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ స్థలాలను అక్రమంగా కబ్జా చేసుకుని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.తదుపరి ఈ స్థలంలో మరల నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## మంచిర్యాలలో రెండు లాడ్జిలను సీజ్

**వారధి న్యూస్, మంచిర్యాల:** మంచిర్యాల జిల్లా కేంద్రంలో వ్యభిచారం ఆరోపణలతో పలు లాడ్జిలపై పోలీసులు దాడులు నిర్వహిస్తున్నారు. శనివారం, పట్టణంలోని రెండు లాడ్జీలను సీజ్ చేసినట్లు సీఐ బన్సీలాల్ తెలిపారు.మాటలాడుతూ, గతంలో ఈ లాడ్జీలపై కేసులు నమోదవ్వడంతో పాటు, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు. సబ్ డివిజన్ మెజిస్ట్రేట్ మరియు ఆర్డీవో ఉత్తర్వుల ప్రకారం ఈ చర్య తీసుకున్నట్లు ఆయన తెలిపారు. లాడ్జి నిర్వాహకులు పద్ధతి మార్చుకోకుండా వివిధ అసాంఘిక కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని గుర్తించారు.







## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

**వారధి న్యూస్, పెబ్బేర్:** పెబ్బేరు సమీపంలో జాతీయ రహదారి 44 పై బి సి ఎం సైకిల్ మోటార్ ఢీకొట్టగా ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైనట్టు ఎస్ ఐ హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు. జాతీయ రహదారి 44 బొరవెల్లి గ్రామం నుండి పెబ్బేరు వైపు వస్తున్న మోటర్ సైకిల్ ను వెనకనుండి అతివేగంగా వస్తున్న డి సి ఎం ముందు వెళ్తున్న కంటేనర్ ను డి కొట్టి అదుపు తప్పి ముందు వెళ్తున్న మోటర్ సైకిల్ ను డి కొట్టగా మోటర్ సైకిల్ పై వెళ్తున్న ఇద్దరిలో బోరవెల్లి చెందిన రాజేష్ అనే వ్యక్తి మృతి చెందారు. మధు అనే మరో వ్యక్తికి గాయాలైనట్లు అయన తెలిపారు. డి సి ఎం డ్రైవర్ అతి వేగం వల్ల ప్రమాదం జరిగినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## మెదక్ జిల్లా ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్‌గా దొంత నరేందర్ ఎన్నిక

**వారధి న్యూస్, మెదక్:** మెదక్ జిల్లా ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్‌గా టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం స్థానిక టీఎన్జీవో భవనంలో జరిగిన సమావేశంలో గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, మరియు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.స్టీరింగ్ కమిటీ సభ్యులుగా టీఎన్జీవో జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, ట్రెస జిల్లా అధ్యక్షులు మహేందర్ గౌడ్, పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్, ఎస్టియు జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పద్మారావు, టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రణీద్ కుమార్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగయ్య, మరియు విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జగదీష్ చంద్ర ఎన్నికయ్యారు.

**సమస్యల పరిష్కారానికి పోరాటం**

జేఏసీ చైర్మన్‌గా ఎన్నికైన దొంత నరేందర్, మెదక్ జిల్లాలో అన్ని వర్గాల ఉద్యోగుల హక్కుల పరిరక్షణ మరియు సమస్యల సాధన కోసం రాష్ట్ర జేఏసీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాలు అందించేందుకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, వైద్యులు, అడ్వకేట్స్, మరియు జర్నలిస్టులను మమేకం చేసి జిల్లాను రాజన్న జోన్ నుండి చార్మినార్ జోన్‌కు మార్చడానికి ప్రయత్నిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎండి ఇక్బాల్ పాషా, ఫజాలుద్దీన్, విష్ణువర్ధన్ రెడ్డి, కొంగోటి యాదగిరి, శ్యాంసుందర్, మంగ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## పెబ్బేరు ఎస్ బి ఐ ఎటిఎంలో చోరీ

**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎస్ బి ఐ ఎటిఎం వద్ద శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు భారీ చోరీకి పాల్పడ్డారు. గ్యాస్ కట్టర్ ఉపయోగించి ఎటిఎం లోకి చొరబడి దొంగతనం చేశారు.

ఎటిఎం పని చేయడం లేదని షెట్టర్ ఓనర్ శుక్రవారం సాయంత్రం సమాచారాన్ని అందించిన తర్వాత, అక్కడకు వచ్చిన టెక్నిషన్ మిషన్ ను పరిశీలించగానే ఖంగు తిన్నాడు. బ్యాంకు అధికారులకు, పోలీసులకు సమాచారం అందించిన వెంటనే, ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తన బృందంతో ఘటన స్థలాన్ని పరిశీలించారు. సీజీసీ క్లూస్ టీమ్‌ను పిలిపించి ఎంక్వయిరీ ప్రారంభించారు.వనపర్తి డీస్పీ వెంకటేశ్వర్లు మరియు ఏఎస్పీ రాందాస్ ఘటన స్థలాన్ని సందర్శించి బ్యాంకు అధికారుల నుంచి చోరీకి సంబంధించిన వివరాలను సేకరించారు. గుర్తు తెలియని దుండగులు ఎటిఎంలో ఉంచిన దాదాపు రూ. 17,92,500లను ఎత్తుకెళ్ళారని, దీనిపై సమగ్ర విచారణ జరిపి దొంగలను పట్టుకోవాలని ఎస్ బి ఐ బ్యాంకు మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగుతున్నట్లు పెబ్బేరు ఎస్సై తెలిపారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

# Movie Time మూవీ టైమ్



## మమ్మీ అయినా డోంట్ కేర్..

గత కొంతకాలంగా శ్రీయ కోశ్చీవ్ ఫోటోషూట్లు అంతర్జాలంలో దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాతా ఈ భామ హద్దులు చెరిపేసి చెలరేగిపోతోంది. భర్త కోశ్చీవ్ తో పబ్లిక్ లోనే హగ్గులు, కిస్సులతో రెచ్చిపోతున్న శ్రీయ, ఫోటోషూట్ల విషయంలో దుమ్ము దులిపేస్తోంది. ఇలా అయితే లాభం లేదు. నేటితరంతో పోటీపడాలంటే తాడో పేడో తేల్చాల్సిందే అన్నట్టుగా ఉంది శ్రీయ వ్యవహారం. తాజాగా శ్రీయ మరోసారి తనదైన శైలిలో ఫోటోషూట్ లో రివీలింగ్ డ్రెస్ లో చెలరేగిపోవడం హాట్ టాపిక్ గా మారింది. శ్రీయ బ్లౌజ్ ఊహించిన దానికంటే స్పైసీగా డిజైన్ చేయడం ఇక్కడ గమనించదగినది. ఇది రొటీన్ కి భిన్నంగా తన ఇన్నర్ అందాలను ఒక రేంజులో ఎలివేట్ చేస్తోంది. సీనియర్ బ్యూటీ తగ్గేదేలే అన్నట్టుగా చెలరేగిపోయింది.  శ్రియా శరణ్ దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో అత్యంత పాపులర్ నటీమణులలో ఒకరిగా వెలుగుతోంది. పెళ్లి తర్వాతా ఈ భామ షైన్ అవుతున్న తీరు నిజంగా ఆశ్చర్యపరుస్తోంది. శ్రీయ కంటే చాలా ఆలస్యంగా వచ్చి కనుమరుగైన చాలా మంది భామలతో పోలిస్తే ఇప్పటికీ అదే గ్లామర్ తో దుమ్ము రేపుతోంది. ఫ్యాషన్ ఐకాన్‌గా శ్రియా శరణ్ తనను తాను ఆవిష్కరించుకుంటున్న తీరు ఆశ్చర్యపరుస్తోంది. ఇటీవలే SIIMA బిజినెస్ అవార్డ్ నైట్ ఈవెంట్‌కు హాజరైనప్పుడు గుబులు రేపే లుక్ తో కనిపించింది. ఇంతలోనే ఇప్పుడు టూమచ్ రివీలింగ్ డ్రెస్ లో దుమారం రేపింది. దీనికి ఒక నెటిజన్ స్పందిస్తూ `మిరుమిట్లుగొలిపే అందం` అని ప్రశంసించారు. శ్రియా శరణ్ చివరిగా డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రీమియర్ అయిన హిందీ సిరీస్ `షోటైమ్`లో కనిపించింది. మిహిర్ దేశాయ్ - అర్చిత్ కుమార్ దీనికి దర్శకత్వం వహించారు. తారాగణంలో నసీరుద్దీన్ షా, ఇమ్రాన్ హష్మీ, మహిమా మక్వానా, మౌని రాయ్, రాజీవ్ ఖండేల్‌వాల్, శ్రియా శరణ్, విశాల్ వశిష్ఠ వంటి పేర్లు ఉన్నాయి. ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, సోమెన్ మిశ్రా , మిహిర్ దేశాయ్ ఈ షోను నిర్మించగా, ఆనంద్ భాస్కర్ సంగీతం అందించారు. తదుపరి తన ప్రాజెక్టుల గురించి ప్రకటించాల్సి ఉంది.



## విక్టరీ వెంకటేష్ మూవీ సెట్స్ లో నటసింహం నందమూరి బాలకృష్ణ

విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌ల సెన్సేషనల్ కాంబినేషన్‌లో క్రేజీ ఎంటర్‌టైనర్ #వెంకీఅనిల్03 పొల్లాచ్చిలో లెన్తీ, క్రూసియల్ షెడ్యూల్‌ను పూర్తయిన తర్వాత, ప్రస్తుతం హైదరాబాద్‌లోని RFCలో న్యూ  షూటింగ్ షెడ్యూల్‌తో జరుగుతోంది. వెంకటేష్‌తో పాటు ప్రముఖులు నటీనటులు షూటింగ్‌లో పాల్గొంటున్నారు. తాజాగా ఈ సెట్స్ లోకి ప్రత్యేక అతిథి వచ్చారు. RFCలో లేటెస్ట్ షెడ్యూల్‌లో నటసింహం నందమూరి బాలకృష్ణ #వెంకీఅనిల్3 సెట్స్ లో సందడి చేశారు. ఈ ఆన్-లొకేషన్ స్టిల్స్‌లో బాలకృష్ణ, వెంకటేష్, అనిల్ రావిపూడి మధ్య సోదరభావం చూడటం డిలైట్ ఫుల్ గా వుంది. బాలయ్య రాకతో టీం చాలా థ్రిల్ అయ్యింది. బాలకృష్ణ, వెంకటేష్ మంచి స్నేహితులు. అనిల్ రావిపూడి NBK ఆల్-టైమ్ హిట్ భగవంత్ కేసరిని రూపొందించారు, ఈ మూవీ SIIMAలో ఉత్తమ చిత్రం అవార్డును గెలుచుకుంది. ఈ చిత్రంలో వెంకటేష్ భార్యగా ఐశ్వర్య రాజేష్ నటిస్తుండగా, మీనాక్షి చౌదరి ఎక్స్ లవర్ గా కనిపించనుంది. ఈ ట్రై యాంగిల్ క్రైమ్ డ్రామా ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమా కోసం పని చేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్, తమ్మిరాజు ఎడిటర్. ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ కో -రైటర్స్. వి వెంకట్ యాక్షన్ డైరెక్టర్.



## 'శ్వాగ్' నుంచి సాంగ్ రిలీజ్

కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్ టైనర్ 'శ్వాగ్'.  పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.శ్రీవిష్ణు ను డిఫరెంట్ క్యారెక్టర్స్ లో ప్రజెంట్ చేసిన టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.  వివేక్ సాగర్ కంపోజ్ చేసిన ఫస్ట్ సింగిల్ సింగరో సింగ, సెకండ్ సింగిల్- గువ్వ గూటి సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. తాజాగా మేకర్స్ శ్వాగ్ థర్డ్ సింగిల్ 'ఇంగ్లాండు రాణి' సాంగ్ ని రిలీజ్ చేశారు.  వివేక్ సాగర్  క్యాచిగా స్కోర్ చేసిన సాంగ్ లో అనుభూతిగా రీతూ వర్మ క్యారెక్టర్ ని చాలా ఇంట్రస్టింగా ప్రజెంట్ చేశారు. స్వరూప్ గోలి లిరిక్స్ ఆకట్టుకున్నాయి. కైలాష్ ఖేర్ తన ఎనర్జిటిక్ వోకల్స్ తో కట్టిపడేశారు. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ అయ్యింది.